తెలుగు దినపత్రిక
RNI TG TEL/ 26/A0381
# సిరి
People's Voice
వార్త పత్రిక
16-07-2026
గురువారం హైదరాబాద్
సంపుటి: (volume): 1
సంచిక: (ISSUE): 158
PUBLISHED FROM HYDERABAD
పేజీలు-8 వెల:రూ.4 /–

తెలుగు దినపత్రిక
సిరి
People's Voice
RNI:TGTEL/26/A0381
siridailynews@gmail.com
/siridailynews
@siridailynews
విలేకరులు కావలెను
ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న సిరి దినపత్రిక లో తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్ తో పాటు, అన్ని జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలకు మరియు మండలాలకు విలేకరులు కావలెను.
99897 78881, 7702344303, 9440451575

## ఆదిలాబాద్ సీసీఐని వెంటనే తెరిపించాలి

- కేంద్ర మంత్రి కుమారస్వామికి బీఆర్ఎస్ నేతల విజ్ఞప్తి
- వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపాలి
- సీసీఐ తెరిచేదాకా బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుంది
- పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

3



## హెల్త్ కార్డుల పంపిణీ కూడా జూటాయే

- డేట్లు, డెడ్‌లైన్లు మారుతున్నాయి.. కార్డుల జారీ లేదు
- ప్రీమియం వసూలు చేసి పథకం అమలు చేయకపోవడం మోసమే
- బీఆర్ఎస్ నేత హరీష్‌రావు ఫైర్

3



# మార్పు ముసుగులో..
# మాయాజాలం!

- డిజిటల్ పాఠాల పేరిట ప్రచార ఆర్భాటాలు
- క్షేత్రస్థాయిలో మౌలిక వసతుల లేమి
- ఉపాధ్యాయుల కొరతతో కునారిల్లుతున్న సర్కారు బడులు
- ప్రైవేటుకు ధీటుగా ఎలా?



**(తెలంగాణ ప్రత్యేక ప్రతినిధి - సిరిన్యూస్)**

ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తాం.. కార్పొరేట్ సంస్థలకు దీటుగా బడులను తీర్చిదిద్దుతాం.. డిజిటల్ విప్లవంతో సరికొత్త మార్పులు తెస్తాం.. ఇవీ ఏటా బడ్జెట్ సమావేశాల్లో, ప్రభుత్వ వేదికలపై పాలకులు గుప్పించే రంగుల హామీలు. 'మన ఊరు - మన బడి' (ప్రస్తుతం 'అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు') వంటి ప్రతిష్టాత్మక పథకాల ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చేశామని పాలకులు ప్రకటనలు గుప్పిస్తున్నారు. కానీ క్షేత్రస్థాయికి వెళ్లి చూస్తే ఈ 'మార్పు' ముసుగు వెనుక పెద్ద మాయాజాలమే సాగుతోందని స్పష్టమవుతోంది. ఆర్భాటంగా ప్రవేశపెట్టిన పథకాలు, డిజిటల్ స్కీన్‌లు నేడు మూలనపడ్డాయి. ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా వేధిస్తుండగా, కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులు నరకం చూస్తున్నారు. సంస్కరణల పేరిట జరుగుతున్న ఈ ప్రయోగాల వల్ల పేద విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతోంది.

**'అమ్మ ఆదర్శ కమిటీలు'.. నిధుల కోసం పాట్లు**

పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, మరమ్మతుల బాధ్యతలను మహిళా స్వయం సహాయక సంఘాలకు అప్పగిస్తూ ప్రభుత్వం 'అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల' విధానాన్ని తెచ్చింది. పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికే రంగులు వేయడం, మరుగుదొడ్ల నిర్మాణం, తాగునీటి వసతి కల్పించడం ఈ కమిటీల ప్రధాన లక్ష్యం. అయితే, ఈ పనులు చేసిన మహిళా సంఘాలకు ప్రభుత్వం నుంచి సకాలంలో నిధులు విడుదల కాలేదు. అనేక చోట్ల స్వయం సహాయక సంఘాల మహిళలు అప్పులు తెచ్చి పనులు చేయగా, బిల్లులు రాక వారు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. నిధుల కొరత కారణంగా చాలా బడులలో పనులు సగంలోనే నిలిచిపోయి, పథకం ఆశయం నీరుగారిపోయింది.

మిగతా 2వ పేజీలో..




## బాలికపై గ్యాంగ్‌రేప్ కేసులో ఐదుగురికి జీవిత ఖైదు

బాధితురాలికి రూ.12 లక్షల పరిహారం
ఒక్కో నిందితుడికి రూ.20 వేల జరిమానా
జగిత్యాల ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక పోక్సో కోర్టు కీలక తీర్పు

**జగిత్యాల, జూలై 15, సిరిన్యూస్:**

మహిళలు, చిన్నారులపై లైంగిక నేరాలకు పాల్పడే వారికి గట్టి హెచ్చరికగా నిలిచే తీర్పును జగిత్యాల ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక పోక్సో

మిగతా 3వ పేజీలో..

## తెలంగాణలో పెరిగిన ఉష్ణోగ్రతలు

- భారీగా పెరిగిన విద్యుత్ వినియోగం
- జూలైలో విద్యుత్ డిమాండ్‌లో 7.3 శాతం వృద్ధి
- గ్రేటర్ హైదరాబాద్‌లో అత్యధికంగా 11.9 శాతం పెరిగిన వాడకం
- నిరంతరాయ విద్యుత్ సరఫరాకు డిస్కమ్‌ల ప్రత్యేక ఏర్పాట్లు
- క్షేత్రస్థాయిలో 24 గంటల పర్యవేక్షణ చేస్తున్న విద్యుత్ శాఖ సిబ్బంది

2

జూలై 1-14 (2026 - 2025) విద్యుత్ వినియో

| విభాగం | 2026 (MU) | 2025 (MU) | పెరుగుదల (MU) | వృద్ధి (%) |
|---|---|---|---|---|
| టీజీఎస్పీడీసీఎల్ | 2,510.23 | 2,338.79 | 171.44 | 7.3% |
| గ్రేటర్ హైదరాబాద్ (GHMC) | 1,071.94 | 957.79 | 114.15 | 11.9% |
| టీజీ ట్రాన్స్‌కో | 3,577.04 | 3,326.29 | 250.75 | 7.5% |



## కలిసి పని చేద్దాం..

- సమస్యల కోసం ఒకే వేదికగా పోరాటం
- చర్చలు జరిపిన ఆర్టీసియన్ జాక్, పవర్ జాక్ నేతలు

**తెలంగాణ బ్యూరో, సిరి న్యూస్:**

తెలంగాణలోని విద్యుత్ కార్మికులందరూ ఏకతాటిపైకి వచ్చేందుకు మార్గం సుగమం అయ్యిందా? మొన్నటివరకు ఉద్యోగులు, కార్మికులు చెరో వైపు ఉండటం మూలంగా జరుగుతున్న నష్టాన్ని భర్తీ చేసేందుకు ఇరు పక్షాల నాయకుల సిద్ధమైనట్టు

మిగతా 2వ పేజీలో..




## ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ గడువు పొడిగింపు

- తెలంగాణ సహా పలు రాష్ట్రాలకు కేంద్ర ఎన్నికల సంఘం అవకాశం
- ఆగస్టు 3 వరకు ఇంటింటి సర్వే, దరఖాస్తుల స్వీకరణ
- అక్టోబర్‌లో తుది ఓటర్ల జాబితా విడుదల
- నకిలీ, మరణించిన ఓటర్ల పేర్ల తొలగింపుపై దృష్టి

2

## హుస్సేన్ సాగర్ ప్రాజెక్టులో ప్రదీప్ కన్‌స్ట్రక్షన్స్‌కు ఊరట

- యథాతథ స్థితి కొనసాగించాలని తెలంగాణ హైకోర్టు ఆదేశం
- ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణంపై వివాదం
- తదుపరి ఉత్తర్వుల వరకు బలవంతపు చర్యలు వద్దన్న ధర్మాసనం
- కౌంటర్ దాఖలు చేయాలని జీహెచ్ఎంసీకి ఆదేశం

3






## పాతబస్తీ ఓటర్ల జాబితా సవరణపై రాజకీయ దుమారం

- ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణతో పాతబస్తీలో ఆందోళన
- ధ్రువీకరణ పత్రాల నిబంధనలపై ఎంఐఎం అభ్యంతరం
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసి వినతిపత్రం
- ఓటర్ల జాబితా మార్పులపై రాజకీయ వర్గాల్లో చర్చ
- వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**హైదరాబాద్, జూలై 15, సిరిన్యూస్**

కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తెలంగాణలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ హైదరాబాద్ పాతబస్తీలో రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. ఓటర్ల వివరాల పరిశీలనలో భాగంగా అధికారులు అదనపు ధ్రువీకరణ పత్రాలు కోరుతుండటంతో పలువురు ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని

మిగతా 3వ పేజీలో..



## బోనాల ఉత్సవాలకు విద్యుత్ శాఖ సమాయత్తం!

- ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగనివ్వం
- ఊరేగింపులో నిరంతర విద్యుత్ సరఫరా
- టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వీ పాటిల్

**తెలంగాణ బ్యూరో, సిరి న్యూస్:**

తెలంగాణలో ఆషాడం పురస్కరించుకొని జరిగే బోనాల మహోత్సవాలకు టీజీఎస్పీడీసీఎల్ సర్వం సిద్ధంగా ఉందని, నిరంతరాయ విద్యుత్ సరఫరా కోసం ప్రత్యేక

మిగతా 2వ పేజీలో..

# రాష్ట్రాన్ని అభివృద్ధికి నమూనాగా నిలుపుతాం

**హైదరాబాద్, జూలై 15, సిరిన్యూస్ :**

రాష్ట్రాన్ని అభివృద్ధికి నమూనాగా నిలపాలనే ఆలోచనతో తెలంగాణ రైజింగ్ పాలసీ రూపొందించామని, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చే లక్ష్యసాధనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి పెట్టుబడులు, ఉద్యోగ కల్పన కీలకం అని, ఇందులో భాగంగా పరిశ్రమల కల్పనకు అవసరమైన అన్ని మౌలిక వసతులు, సౌకర్యాలు, అనుమతులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఫ్యూచర్ సిటీలో అమెజాన్ డేటా సెంటర్‌కు సీఎం రేవంత్ రెడ్డి బుధవారం శంకుస్థాపనచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఫ్యూచర్ సిటీకి వచ్చే పెట్టుబడులు, పరిశ్రమలకు మంచి ప్రోత్సాహకంగా ఉపయోగపడనుందన్నారు. ఫ్యూచర్ సిటీలో అత్యంత అధునాతనమైన నగరాన్ని నిర్మించాలని ఫార్చ్యూన్500 కంపెనీల పెట్టుబడులను ఆకర్షించడానికి తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను 2025 డిసెంబర్‌లో నిర్వహించామని గుర్తు చేశారు. 2034 నాటికి అమెజాన్ సంస్థ రూ.లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టాలని విజ్ఞప్తి చేశారు. అమెజాన్ సంస్థ పెట్టుబడులకు సంబంధించి ప్రతి నెలా ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామంటూ తమ కార్యకలాపాలను మరింతగా విస్తరించాలని అమెజాన్‌కు విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. పరిశ్రమలు, పర్యాటకం, ఎనర్జీ, ఆరోగ్యం, స్పోర్ట్స్ వంటి రంగాల్లో నిర్దిష్టమైన పాలసీలు రూపొందించామని, ఉద్యోగ కల్పన కోసం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని వివరించారు. అమెజాన్ లాంటి సంస్థలు పెట్టుబడులకు ముందుకొస్తే ఆ ప్రాంతాల్లో ఇతర కంపెనీలు, పరిశ్రమల ఏర్పాటుకు దోహదపడుతుందన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల 1.34 కోట్ల మంది నివసిస్తున్నారని, ఉద్యోగావకాశాలు కల్పనతోపాటు కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దాలని, నగరంలో ఉన్న పరిశ్రమలను తరలించే అవసరం ఉందని, మూసీ నది ప్రక్షాళన, మెట్రో రైలు విస్తరణ చేయాల్సి ఉందని తెలిపారు. మూడు లక్షల ఆర్టీసీ బస్సులను ఎలక్ట్రిక్ బస్సులుగా మార్చడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని, నగరంలో డీజిల్ మీద ఆధారపడి నడుస్తున్న రెండు లక్షల ఆటోలను రెట్రో ఫిట్టింగ్ ద్వారా ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చే దిశగా అడుగులు పడుతున్నాయని, ఎలక్ట్రిక్ వాహనాల రిజిస్ట్రేషన్‌కు పన్నును పూర్తిగా మినహాయించి హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా మార్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వివరించారు. క్యూర్, ప్యూర్, రేర్ ప్రాంతాలుగా రాష్ట్రాన్ని విభజించామని, అభివృద్ధిలో సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని రేవంత్‌రెడ్డి చెప్పారు.

**ఈ ప్రాంత రైతులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా**

రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్ల కోస భూములను త్యాగం చేసిన రైతులను ఎప్పటికీ ప్రభుత్వం గుర్తు పెట్టుకుంటుందన్నారు. భవిష్యత్ తరాలకు ఒక అద్భుతమైన నగరాన్ని నిర్మించడానికి ముందుకొచ్చి సహకరించిన వారిని అభినందిస్తూ చిన్నచిన్న సమస్యలను పరిష్కరించుకుంటూ అవసరమైన నష్ట పరిహారాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు. భూమి ఇచ్చి అభివృద్ధికి సహకరించిన రైతులను గౌరవించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఆందోళనలు చేపడుతున్న రైతులతో చర్చించాలని మంత్రి శ్రీధర్‌బాబు, మాజీ ఎమ్మెల్యే కె.లక్ష్మా రెడ్డిలకు సూచిస్తున్నానంటూ భూములు కోల్పోయిన రైతుల కుటుంబాలకు ఉపాధి అవకాశాలను కల్పించాలని, మంచి నష్ట పరిహారాన్ని అందించాలని చెప్పారు. కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణా రావు, వాకిటి శ్రీహరి, మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కలిసి పని చేద్దాం..

**మొదటిపేజీ తరువాయి**


తెలిసింది. ఈ మేరకు బుధవారం రోజు ఆర్టీసియన్ జాక్ నేతలు, పవర్ జాక్ నేతలతో హైద్రాబాద్లో సమావేశమయ్యారు. కొన్నాళ్ల క్రితం ఆర్టీసియన్ల డిమాండ్ల పరిష్కారానికి విద్యుత్ శాఖలో సమ్మె జరిగింది. అప్పట్లో ఆర్టీసియన్ జాక్ నేతలు, పవర్ జాక్ నేతల మధ్య వచ్చిన భేదాభిప్రాయాలతో పవర్ జాక్ తో విభేదించి సమ్మె కొనసాగించారు. అప్పట్లో ప్రభుత్వం స్పందించకపోవడంతో ఓ ఇద్దరు ఎమ్మెల్సీలు మధ్యవర్తిత్వంతో సమ్మెను విరమించారు. సర్కారు డిమాండ్ల పరిష్కారానికి హామీ ఇచ్చిన ఇప్పటికి నెరవేరలేదు. మూడు నెలలుగా అసలు ఆర్టీసియన్ జాక్ నేతలను పట్టించుకున్న నాథుడే లేడు. అయితే ఇటీవల కాలంలో పవర్ జాక్ నేతలు కలిసి పోరాడదాం హక్కుల సాధిద్దామని పిలుపు ఇచ్చారు. వారి పిలుపుతో చర్చలకోసం నేడు సమావేశం జరిగింది. ఇందులో ప్రధానంగా భవిష్యత్తులో జరిగే పోరాటాల్లో ఎలా కలిసి పనిచేయాలో అన్న విషయంపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. ముఖ్యంగా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆర్టీసియన్ల డిమాండ్లు నెరవేర్చకపోవడంపై చర్చ జరిగినట్టు సమాచారం. ఇప్పటికే కార్మికులకు ఇవ్వాల్సిన పే రివిజన్ విషయంలో యాజమాన్యాల నిర్లక్ష్యంపై జాక్ నేతలు చర్చించారు. ఇకనుండి సమస్య ఎవరికీ వచ్చినా కలిసి పోరాడాలన్న విషయంపైనే ఇరు వర్గాలు చర్చించాయి.ఇందుకోసం ఎలాంటి ప్రణాళికలు రూపొందించాలన్న విషయంపైనా కూడా రెండు వైపుల నేతల మధ్య చర్చ జరిగింది. జాక్ నేతలు సమస్యల పోరాడటానికి మరోమారు సమావేశం కావాలని నిర్ణయించారు. రెండు జాక్ లు ఒక్కటవడం మూలంగా ఇక ముందు కార్మికుల సమస్యల పరిష్కారానికి వేదిక ఒక్కటే కానుండటంపై విద్యుత్ శాఖలో కార్మికులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.




# ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ గడువు పొడిగింపు

**న్యూఢిల్లీ, జూలై 15, సిరిన్యూస్**

తెలంగాణతో పాటు పలు రాష్ట్రాల్లో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ గడువును కేంద్ర ఎన్నికల సంఘం పొడిగించింది. ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న ఎన్యుమరేటర్లు వచ్చే నెల 3వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తారని స్పష్టం చేసింది. తెలంగాణ, పంజాబ్ రాష్ట్రాల్లో జూన్ 25న ప్రారంభమైన ఇంటింటి సర్వేను ఆగస్టు 3 వరకు కొనసాగించాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియను కూడా ఇదే గడువులోగా పూర్తి చేయనున్నారు. తెలంగాణలో ఆగస్టు 10న, పంజాబ్‌లో ఆగస్టు 13న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించనున్నారు. తెలంగాణలో సెప్టెంబర్ 9 వరకు, పంజాబ్‌లో సెప్టెంబర్ 12 వరకు అభ్యంతరాలు, ఫిర్యాదులు స్వీకరించనున్నారు. అనంతరం పరిశీలన పూర్తి చేసి అక్టోబర్ 12న రెండు రాష్ట్రాల్లో తుది ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నారు. ఢిల్లీ, కర్ణాటక రాష్ట్రాల్లో జూన్ 30న ప్రారంభమైన ఇంటింటి సర్వే గడువును ఆగస్టు 8 వరకు పొడిగించారు. ఆగస్టు 17న ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసి, సెప్టెంబర్ 16 వరకు అభ్యంతరాలు స్వీకరిస్తారు. అన్ని ప్రక్రియలు పూర్తయ్యాక అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితాను ప్రకటించనున్నారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) నిర్వహించే ఇంటింటి సర్వేలో భాగంగా నకిలీ ఓట్లు, మరణించిన వారి పేర్ల తొలగింపు, చిరునామా మార్పులు, ఇతర వివరాల సవరణ చేపట్టనున్నారు. సవరించిన గడువులను కచ్చితంగా అమలు చేయాలని ఆయా రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులను కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది.







# 'మార్పు' ముసుగులో.. మాయాజాలం!

**మొదటిపేజీ తరువాయి**

స్మార్ట్ బోర్డులు ఉన్నాయి.. కరెంట్ లేదు.. కార్పొరేట్ పాఠశాలలకు పోటీగా ప్రభుత్వ బడులలో 'డిజిటల్ విద్యా విధానం' తెచ్చామని సర్కారు గొప్పగా చెప్పుకుంటోంది. వందలాది పాఠశాలలకు స్మార్ట్ టీవీలు, ప్రొజెక్టర్లు సరఫరా చేశారు. అయితే, వీటిలో సగానికి పైగా బడుల్లో కరెంట్ బిల్లులు చెల్లించకపోవడంతో విద్యుత్ కనెక్షన్లు కట్ అయ్యాయి. మరికొన్ని చోట్ల ఇంటర్నెట్ సదుపాయం లేదు. సాంకేతిక పరిజ్ఞానంపై ఉపాధ్యాయులకు సరైన శిక్షణ ఇవ్వకపోవడంతో లక్షలాది రూపాయలు పెట్టి కొన్న డిజిటల్ పరికరాలు దుమ్ముకొట్టుకుపోతున్నాయి. ప్రచారం కోసం చేసిన ఈ ఖర్చు.. విద్యార్థులకు ఏమాత్రం ఉపయోగపడకుండా పోయింది. విద్యావ్యవస్థకు వెన్నెముక లాంటి ఉపాధ్యాయుల భర్తీ ప్రక్రియను ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. ఏటా వేల సంఖ్యలో ఉపాధ్యాయులు రిటైర్ అవుతున్నా, ఆ ఖాళీలను భర్తీ చేయడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా వందలాది పాఠశాలలు 'సింగిల్ టీచర్' (ఏకోపాధ్యాయ) బడులుగా మారిపోయాయి. ఒకే ఉపాధ్యాయుడు ఒకటో తరగతి నుండి ఐదో తరగతి వరకు ఉన్న విద్యార్థులందరినీ ఒకే గదిలో కూర్చోబెట్టి పాఠాలు చెప్పాల్సిన దుస్థితి నెలకొంది. ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య ఎలా అందుతుందనేది మిలియన్ డాలర్ల ప్రశ్న.

**కనీస వసతులు కరవు.. బాలికల అవస్థలు**

ఆధునిక విద్యా విధానం మాట పక్కనబెడితే, కనీస ప్రాథమిక వసతుల కల్పనలోనూ విద్యా శాఖ విఫలమైంది. రాష్ట్రంలోని దాదాపు 40 శాతం పాఠశాలల్లో బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్ల సదుపాయం లేదు. ఉన్నా అవి వాడుకలో లేవు. దీనివల్ల హైస్కూల్ చదివే బాలికలు మధ్యలోనే బడి మానేస్తున్నారు. అనేక బడుల్లో సురక్షితమైన తాగునీరు దొరకక విద్యార్థులు ఇంటి నుంచే బాటిళ్లు తెచ్చుకోవాల్సి వస్తోంది. వర్షాకాలం వస్తే కురిసే స్లాబులు, పగుళ్లు ఇచ్చిన గోడల మధ్యే విద్యార్థులు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని చదువుకుంటున్నారు.

**బడ్జెట్ కోతలు - కేటాయింపులు ఎటు?**

ప్రభుత్వం ఏటా ప్రవేశపెట్టే బడ్జెట్‌లో విద్యా రంగానికి కేటాయిస్తున్న వాటా క్రమంగా తగ్గుతోంది. పొరుగు రాష్ట్రాలు తమ బడ్జెట్‌లో 15 శాతం నుండి 20 శాతం వరకు విద్యకు కేటాయిస్తుంటే, మన రాష్ట్రంలో అది పట్టుమని 6 శాతం నుండి 7 శాతం దాటడం లేదు. ఈ కేటాయించిన నిధుల్లోనూ సింహభాగం జీతాలకే సరిపోతుండటంతో, పాఠశాలల ఆధునికీకరణకు రూపాయి కూడా మిగలడం లేదు.

# తెలంగాణలో పెరిగిన ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్, జూలై 15 (సిరి న్యూస్):**

ఎల్‌నినో ప్రభావం, తీవ్ర ఉక్కపోత, వర్షాలు ఆలస్యం కావడంతో తెలంగాణలో విద్యుత్ వినియోగం జూలై నెలలో రికార్డు స్థాయిలో పెరిగింది. సాధారణంగా వర్షాకాలంలో డిమాండ్ తగ్గుముఖం పట్టాల్సి ఉండగా, ఈ ఏడాది అందుకు భిన్నంగా అసాధారణ వాతావరణ పరిస్థితుల వల్ల గృహ, వాణిజ్య, పారిశ్రామిక రంగాల్లో విద్యుత్ వాడకం గణనీయంగా పెరిగిందని అధికారులు వెల్లడించారు.

**జూలై 1–14 (2026 – 2025) విద్యుత్ వినియోగం**

| విభాగం | 2026 (MU) | 2025 (MU) | పెరుగుదల (MU) | వృద్ధి (%) |
|---|---|---|---|---|
| టీజీఎస్పీడీసీఎల్ | 2,510.23 | 2,338.79 | 171.44 | 7.3% |
| గ్రేటర్ హైదరాబాద్ (GHMC) | 1,071.94 | 957.79 | 114.15 | 11.9% |
| టీజీ ట్రాన్స్‌కో | 3,577.04 | 3,326.29 | 250.75 | 7.5% |

**గణాంకాలు ఏం చెబుతున్నాయంటే:**

జూలై 1 నుంచి 14 వరకు నమోదైన గణాంకాల ప్రకారం, టీజీఎస్పీడీసీఎల్ పరిధిలో విద్యుత్ వినియోగం గత ఏడాది 2,338.79 మిలియన్ యూనిట్లు ఉండగా, ఈ ఏడాది అది 2,510.23 మిలియన్ యూనిట్లకు చేరింది. అంటే సుమారు 171.44 మిలియన్ యూనిట్ల (7.3 శాతం) వృద్ధి నమోదైంది. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో గతంతో పోలిస్తే 11.9 శాతం అధికంగా విద్యుత్ వినియోగం పెరిగింది.

**ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు**

పెరిగిన డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ శాఖ అప్రమత్తమైంది. ప్రభుత్వ ముందస్తు ప్రణాళికలతో తగినంత విద్యుత్‌ను సమకూర్చుకోవడంతో పాటు, లోడ్ మేనేజ్‌మెంట్, సబ్‌స్టేషన్ల సామర్థ్య పెంపు, ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణను సమర్థవంతంగా చేపడుతోంది. క్షేత్రస్థాయిలో ఇంజినీర్లు, సిబ్బంది 24 గంటలూ అందుబాటులో ఉంటూ ఫీడర్లు, విద్యుత్ లైన్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఎక్కడా అంతరాయం కలగకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందిస్తున్నామని, అత్యవసర పరిస్థితుల్లో వినియోగదారులు వెంటనే స్పందించాలని అధికారులు కోరుతున్నారు. టీజీఎస్పీడీసీఎల్‌తో పాటు టీజీఎన్పీడీసీఎల్ పరిధిలోని వరంగల్, నిజామాబాద్ తదితర ప్రాంతాల్లో కూడా నిరంతర విద్యుత్ సరఫరాకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

## బోనాల ఉత్సవాలకు
# విద్యుత్ శాఖ సమాయత్తం!

**మొదటిపేజీ తరువాయి**

ఏర్పాట్లు చేసినట్టు టీజీఎస్పిడిసీఎల్ సీఎండీ జితేష్ వి పాటిల్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలిచే ఆషాఢ బోనాల మహోత్సవాలు ఈ ఏడాది జూలై 16 నుంచి ఆగస్టు 13 వరకు హైదరాబాద్, సికింద్రాబాద్‌తో పాటు తెలంగాణ వ్యాప్తంగా అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా లక్షలాది మంది భక్తులు అమ్మవారి ఆలయాలను దర్శించుకోనున్న నేపథ్యంలో దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్) భక్తులకు ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరాయ, నాణ్యమైన, సురక్షిత విద్యుత్ సరఫరా అందించేందుకు విస్తృత ఏర్పాట్లు పూర్తి చేసిందన్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్‌తో పాటు సంస్థ పరిధిలోని అన్ని జిల్లాల్లో ఇందుకోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు అయన తెలిపారు. హైదరాబాద్ లోని గోల్కొండ, బల్కంపేట, సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి, లాల్‌దర్వాజ, హరిబౌలి తదితర ప్రధాన బోనాల ఉత్సవ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని అయన పేర్కొన్నారు. ప్రధాన ఆలయాలు, ఊరేగింపు మార్గాల్లో నిరంతరాయ విద్యుత్ సరఫరా. 24 గంటల ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు, ఎమర్జెన్సీ రెస్పాన్స్ బృందాలు ఏర్పాటు చేస్తున్నామని అయన అన్నారు. సబ్‌స్టేషన్లు, ఫీడర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్లకు ఇప్పటికే ముందస్తు తనిఖీలు పూర్తి చేశామన్నారు. జీహెచ్‌ఎంసీ, పోలీసు, దేవాదాయ శాఖలతో సమన్వయంగా ప్రత్యేక పర్యవేక్షణతో పాటు ఆలయాల పరిసరాల్లో విద్యుత్ భద్రతా చర్యలు, ప్రమాదకర పరిస్థితుల నివారణ, ప్రజలు విద్యుత్ భద్రతా నిబంధనలు పాటించాలని అయన కోరారు. విద్యుత్ సంబంధిత అత్యవసర పరిస్థితుల్లో 1912 టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ను సంప్రదించాలని సీఎండీ జీతేష్ వి. పాటిల్ పేర్కొన్నారు. బోనాల మహోత్సవాల సందర్భంగా ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన, విశ్వసనీయమైన, సురక్షిత విద్యుత్ సరఫరా అందించేందుకు టీజీఎస్పీడీసీఎల్ అధికారులు, ఇంజినీర్లు, సిబ్బంది 24 గంటలూ అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా అన్ని ప్రాంతాల్లో విద్యుత్ సేవలను పటిష్ఠంగా నిర్వహిస్తున్నాం అని తెలిపారు.

# విద్యలో అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యం

- **గత పదేళ్లుగా నిర్లక్ష్యానికి గురైన విద్య**
- **పేద విద్యార్థులకు అన్యాయం చేశారు**
- **త్వరలో 9 రకాల విద్యా కిట్‌ల పంపిణీ**
- **ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**వనపర్తి, జులై 15, సిరిన్యూస్:**

గతంలో రాష్ట్రంలో వెనుకబడిన విద్య స్థానాన్ని ప్రస్తుతం మెరుగుపరుచుకుంటూ ఒకటవ స్థానానికి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు, జిల్లాలోని కొత్తకోట ప్రభుత్వ బాలికల హై స్కూల్ నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా విద్యార్థులతో ఏర్పాటు చేసే సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనాడు ప్రతి ఒక్కరు మంచిగా చదువుకొని జిల్లా పేరు నిలబెట్టాలని ఆత్మగౌరవంతో బతకాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులకు ఆనందం పొందే విధంగా నాణ్యతమైన చదువు ఇప్పించాలని ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అంగన్వాడీ లను మొదలుకొని ప్రభుత్వ పాఠశాలలను మొత్తం నిర్లక్ష్యం చేసి పేద ప్రజలకు విద్యను దూరం చేసిన ఘనత గత ప్రభుత్వాన్నిదాని ఆయన అన్నారు. ఉదాహరణకు 44వ జాతీయ రహదారిపై ఉన్న కొత్తకోట బాలికల పాఠశాలను పట్టించుకోకుండా చెట్ల కిందనే చదువుకుంటున్నారని ఎన్నికల ముందు ఇది చూసిన ప్రస్తుత ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి నా దృష్టి తీసుకొచ్చిన వెంటనే నిధులు కేటాయించి పాఠశాల నిర్మాణం పూర్తిచేశామని ఆయన అన్నారు, గత ప్రభుత్వంలో పోల్చుకుంటే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం లో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో గతంలో 35, 36 స్థానంలో ఉన్న విద్య నేడు 18వ స్థానానికి తీసుకొచ్చిన ఘనత ఈ ప్రభుత్వం దక్కిందని ఈ ఘనత ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యార్థులదని ఆయన అన్నారు,



ప్రస్తుతం 26 వేల పాఠశాలలో 18 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని 11000 ప్రైవేట్ పాఠశాలలో 32 వేల మంది విద్యార్థులే ఉన్నారని గత పది సంవత్సరాలలో పోల్చుకుంటే ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు భారీగా చేరారని ఆయన అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాభివృద్ధికోసం ప్రభుత్వ టీచర్లనే విదేశాలకు పంపి విద్యపై అవగాహన కల్పించే విధంగా ప్రయత్నిస్తున్నామని ఆయన అన్నారు, తెలంగాణలో 9 రకాల ఎడ్యుకేషన్ కిట్టు పంపిణీ చేస్తున్నామని ఆయన అన్నారు ప్రభుత్వ బడిలో మంచి చదువు అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో చదవాలని ఒకవేళ ఎవరైనా అవహేళన చేస్తే ముఖ్యమంత్రి ప్రభుత్వ పాఠశాలలో చదివాడని ఉదాహరణ చూపెట్టాలని ఆయన అన్నారు మంత్రులు దూదిళ్ల శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరిని కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివి మంత్రులయాలని విద్యార్థులు ప్రతి ఒక్కరు గమనించాలని ఆయన అన్నారు ప్రభుత్వ పాఠశాల ఒక్కొక్క విద్యార్థికి సంవత్సరానికి 1, 8 వేల రూపాయలు ఖర్చు చేస్తుందని ఆయన అన్నారు, ప్రతి విద్యార్థి చదువులు ఉన్న రాణించాలి లేకపోతే మైదానంలో వెళ్లి క్రీడలలో రాణించాలని ఆయన విద్యార్థులను కోరారు చదువులో రాణించలేని సిరాజ్ ఏ ఉద్యోగానికి కూడా పనికిరాడు అని కానీ క్రీడలు రాణించినందుకు గ్రూపు వన్ జాబ్ ఇప్పించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇలాంటి వారు కూడా చాలామంది ఉద్యోగాలు పొందాలని విద్యార్థులు చదువుతో పాటు క్రీడల రాణిస్తే ఉద్యోగాలు పొంది తల్లిదండ్రుల ఆశయం నెరవేర్చాలని ఆయన కోరారు..

**ఇంటి పేరు మార్చుకున్నా చదువును పట్టించుకోలేదు**

వనపర్తి జిల్లాలో ఒక మాజీ ప్రతినిధి ఇంటి పేరు నీళ్లు అని మార్చుకున్నాడు కానీ గతంలో చదువులు మాత్రం పట్టించుకోలేదని రేవంత్ రెడ్డి అన్నారు, నేను ఈ జిల్లాలో నే బాల్య జీవితం గడిపానని జిల్లాలో ఉన్న సమస్యలని తనకు తెలుసని అన్ని సమస్యలు పరిష్కరిస్తానని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు. జూపల్లి కృష్ణారావు. వాకిటి శ్రీహరి. ఎంపీ మల్లు రవి. ఎమ్మెల్యేలు జి.మధుసూదన్ రెడ్డి మెఘా రెడ్డి కుచ్చుకుల రాజేశ్వర్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి. శివసేన రెడ్డి. సరిత తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

**చైనాతో 'అమర రాజా' పోటీ : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

మహబూబ్‌నగర్, ప్రజాతంత్ర, జూలై 15 : పాలమూరు జిల్లాను పారిశ్రామికంగా, ఆర్థికంగా అగ్రగామిగా నిలపడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి స్పష్టం చేశారు. జిల్లాలోని దివిటిపల్లిలో అమరరాజా ఎనర్జీ అండ్ మొబిలిటీ సంస్థ ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన ఎనర్జీ బ్యాటరీ ఉత్పత్తి కేంద్రాన్ని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, మం త్రులు భట్టి విక్రమార్క, జూపల్లి కృష్ణారావు, అమరరాజా సంస్థ చైర్మన్ గల్లా జయదేవ్, ఎండి విక్రమాదిత్యలతో కలిసి ముఖ్య మంత్రి బుధవారం ఘనంగా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కాలుష్యం వేగంగా విస్తరిస్తోందని, వాతావరణంలో మార్పులు వేగంగా వస్తున్నాయని, ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షాలు పడక రైతులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. కాలుష్యం తగ్గించుకోవాల్సిన అవసరం ఉందంటూ కాలుష్య నియంత్రలో ఈవీ వెహికిల్స్ అవసరం ఉందని అన్నారు. దివిటిపల్లి అమర రాజా యూనిట్‌లో 700మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని, ఇందులో 400మంది మహిళా ఉద్యోగులు ఉండటం మహిళా సాధికారితకు నిదర్శనమని అన్నారు. గత ప్రభుత్వాల పాలసీల్లో ఉన్న మంచిని మేం ప్రోత్సహిస్తున్నామని, తమ ప్రభుత్వానికి పాలసీ పెరాలసిస్ లేదని చెప్పారు. తెలంగాణ రైజింగ్ 2047లో భాగంగా ఇండ్రస్ట్రియల్, టూరిజం, హెల్త్ ఇలా అనేక పాలసీలను వమ ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. ప్రస్తుతం దేశ జీడీపీలో 5 శాతం తెలంగాణ వాటాగా ఉంది.. దీన్ని 10 శాతానికి పెంచడమే తమ లక్ష్యమని అన్నారు. అమర రాజా లాంటి సంస్థలు తెలంగాణ రైజింగ్‌కు మద్దతుగా ఉంటున్నాయన్నారు. తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్.. రాష్ట్రంలో మౌలిక సదుపాయలను మెరుగుపరుస్తున్నామని, తెలంగాణను క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి పాలసీలు రూపొందించి ముందుకు వెళ్తున్నామని సీఎం వివరించారు. రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టాలంటే మౌలిక సదుపాయాలు ముఖ్యమని, పారదర్శకంగా విధానాలు రూపొందించుకుని ప్రభుత్వం ముందుకు వెళ్తోందని చెప్పారు.

# హెల్త్ కార్డుల పంపిణీ కూడా జూటాయే

**హైదరాబాద్ జూలై 15, సిరిన్యూస్ :**

ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల ఎంప్లాయిస్ హెల్త్ స్కీం విషయంలో రేవంత్ ప్రభుత్వం తీరు కొండంత రాగం తీసి కూసింత పాట పాడినట్లుంది అని అసెంబ్లీలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ టి.హరీష్‌రావు ధ్వజమెత్తారు. రేవంత్‌కు హడావుడి ఎక్కువ.. అసలు విషయం తక్కువ అని, హెల్త్ కార్డులు ఇవ్వడంతోపాటు ఈరోజు నుంచే ఉచిత వైద్య సేవలు అందిస్తామని చెప్పిన మాటలు జూటా అని తేలిపోయిందని విమర్శించారు. పథకం అమలుకు మార్గదర్శకాల విడుదల లేదు.. నెట్‌వర్క్ హాస్పిటల్స్‌తో సంతృప్తికరమైన ఒప్పందం లేదు.. పథకం అమలు చేయకుండానే రెండు నెలలుగా ఉద్యోగుల జీతం, పెన్షన్ల నుంచి 1.5 శాతం కోత విధించిన సర్కారు పథకం అమలులో మాత్రం చేతులెత్తేసిందని ధ్వజమెత్తారు. అభయ హస్తం మేనిఫెస్టోలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగుల సంక్షేమం విషయంలో ఇచ్చిన హామీ 30 నెలలు గడుస్తున్నా నెరవేర్చకపోవడం సిగ్గుచేటన్నారు. ఉద్యోగుల కంట్రిబ్యూషన్‌తో అన్ని రకాల జబ్బులకు, అన్ని హాస్పిటల్స్‌ల్లో వైద్యం అందించే విధంగా హెల్త్ కార్డులు జారీ చేస్తామన్న మాట నిలబెట్టుకోవడానికి ఇంకెంత సమయం కావాలి అని ఆయన ప్రశ్నించారు. ముందు జూన్ 2 నుంచి హెల్త్ స్కీం అమలు చేస్తాం అన్నరు.. తర్వాత జులై 15 నుంచి అన్నరు.. అతీ లేదు గతీ లేదు..డేట్లు, డెడ్ లైన్లు మారుతున్నాయి తప్ప హామీని మాత్రం లబెట్టుకోలేకపోతున్నారు అని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సంక్షేమం పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యానికి ఇది నిదర్శనమన్నారు. రాష్ట్ర ఏర్పాటులో, అభివృద్ధిలో ఉద్యోగులు, ఉపాధ్యాయుల పాత్రను గుర్తించిన కేసీఆర్ రెండుసార్లు పీఆర్సీ, 73 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చి గౌరవించారని, పెన్షనర్ల వయస్సు పెరుగుతన్నకొద్దీ వారి అవసరాలు తీరేలా పెన్షన్ పెంచారని, ఒక్క రూపాయి తీసుకోకుండా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పింఛనర్లకు వెల్‌నెస్ సెంటర్లు, ఇతర హాస్పిటల్స్ ద్వారా నాణ్యమైన వైద్య సేవలుందించారని వివరించారు. 1శాతం బేసిక్ పేతో మరింత పటిష్ఠంగా ఉద్యోగుల హెల్త్ స్కీం రూపొందించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం చర్యలు తీసుకున్నదన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లపై ఏమాత్రం కనికరం లేకుండా 1.5 శాతం కోత విధిస్తున్నదని, 30 నెలలు గడిచినా పీఆర్సీ లేదు, హెల్త్ కార్డులు లేవు, 6 డీఏల జాడే లేదు.. సీపీఎస్ రద్దు ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. పెన్షన్ బకాయిల అందక మానసిక వ్యథతో రిటైర్డ్ ఉద్యోగులు ప్రాణాలు తీసుకుంటున్నారన్నారు. మలి వయస్సులో పోరాటం చేయాల్సిన దుస్థితి కల్పించావని, హాస్పిటల్స్‌కు నిధులు చెల్లించకుండా పోలీసులకు భద్రత పథకాన్ని అటకెక్కించావని ఆరోపించారు. జర్నలిస్టుల హెల్త్ కార్డులను గాలికి వదిలేసి జర్నలిస్టుల సంక్షేమాన్ని ప్రశ్నార్థకం చేశావన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఎక్కువున్నాయని విద్యా కమిషన్‌తో చెప్పించావు,.. మొన్న రిటైర్డ్ ఇంజినీర్లను జైలుకు పంపుతానని బెదిరింపులకు పాల్పడ్డావు.. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉద్యోగుల పట్ల ఎందుకు పగతో వ్యవహరిస్తున్నావు రేవంత్ రెడ్డీ అని హరీష్‌రావు నిలదీశారు. ఇప్పటికైనా మేనిఫెస్టోలో ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోకుంటే వారి పక్షాన బీఆర్ఎస్ పోరాటానికి సిద్ధం అవుతుందని హెచ్చరించారు. హెల్త్ కార్డులు వెంటనే జారీ చేసి పథకం అమలు చేయకుండా కోత విధించిన డబ్బులను తిరిగి వారి ఖాతాల్లో జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# పాతబస్తీ ఓటర్ల జాబితా సవరణపై రాజకీయ దుమారం

**మొదటిపేజీ తరువాయి**

ఎంఐఎం ఆరోపిస్తోంది. ఈ అంశాన్ని పార్టీ అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే ప్రయత్నాలు ప్రారంభించింది.

**ప్రభుత్వానికి ఎంఐఎం విజ్ఞప్తి**

ఈ సమస్యపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసేందుకు ప్రయత్నించినప్పటికీ అవకాశం లభించలేదని ఎంఐఎం వర్గాలు పేర్కొంటున్నాయి. అనంతరం పార్టీ ప్రతినిధి బృందం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసి తమ అభ్యర్థనలను వినిపించింది. పౌరులకు శాశ్వత నివాస ధ్రువీకరణ పత్రాలు లేదా కుటుంబ నమోదు ధ్రువీకరణ పత్రాలు జారీ చేసే విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించాలని కోరింది. కర్ణాటకలో అమలవుతున్న విధానాన్ని ఆదర్శంగా తీసుకుని తెలంగాణలో కూడా అలాంటి వ్యవస్థను ప్రవేశపెట్టాలని విజ్ఞప్తి చేసింది.

**ఓటర్ల జాబితాపై ఆందోళనలు**

పాతబస్తీలోని అనేక కుటుంబాలు దశాబ్దాలుగా ఒకేచోట నివసిస్తున్నప్పటికీ వారి వద్ద అవసరమైన పాత నివాస ఆధారాలు, చట్టబద్ధ పత్రాలు అందుబాటులో లేకపోవడం వల్ల అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోయే అవకాశం ఉందని ఎంఐఎం అభిప్రాయపడుతోంది. మరోవైపు ఓటర్ల జాబితాలో మరణించిన వ్యక్తుల పేర్లు, ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి పేర్లు కొనసాగడం, ఒకే చిరునామాలో అధిక సంఖ్యలో ఓటర్లు నమోదు కావడం వంటి అంశాలపై కూడా చర్చ కొనసాగుతోంది.

**రాజకీయ సమీకరణాలపై ప్రభావం**

పాతబస్తీ నియోజకవర్గాల్లో ఓటర్ల జాబితాలో గణనీయమైన మార్పులు చోటు చేసుకుంటే భవిష్యత్ స్థానిక సంస్థలు, జీహెచ్ఎంసీ ఎన్నికలపై ప్రభావం పడే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. సంప్రదాయ ఓటు బ్యాంక్‌పై ప్రభావం పడకుండా చూడాలనే ఉద్దేశంతోనే ఎంఐఎం ఈ అంశాన్ని బలంగా ప్రస్తావిస్తోందనే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

**ప్రభుత్వం ఆచితూచి అడుగులు**

ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ఎన్నికల సంఘం పరిధిలోని అంశం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం చట్టపరమైన పరిమితులను దృష్టిలో ఉంచుకుని వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ అంశంలో తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటే రాజకీయ, చట్టపరమైన వివాదాలు తలెత్తే అవకాశం ఉండటంతో ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి అధికారిక నిర్ణయం ప్రకటించలేదు. ప్రత్యేక సవరణ ప్రక్రియ పూర్తయిన తర్వాతే పాతబస్తీ రాజకీయ పరిస్థితులపై స్పష్టమైన చిత్రం వెలుగులోకి వచ్చే అవకాశముందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

# బాలికపై గ్యాంగ్ రేప్ కేసులో

## ఐదుగురికి జీవిత ఖైదు

**మొదటిపేజీ తరువాయి**

కోర్టు వెలువరించింది. మెట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 2020 అక్టోబర్‌లో మైనర్ బాలికపై జరిగిన సామూహిక అత్యాచార (గ్యాంగ్‌రేప్) కేసులో ఐదుగురు నిందితులను దోషులుగా తేల్చిన కోర్టు, వారందరికీ జీవిత ఖైదు విధించింది. అలాగే ఒక్కో నిందితుడికి రూ.20,000 జరిమానా విధిస్తూ, బాధిత బాలికకు రూ.12 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించింది. ప్రధాన జిల్లా సెషన్స్ జడ్జి (ఎఫ్ఏసీ), ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక పోక్సో కోర్టు న్యాయమూర్తి రత్న పద్మావతి ఈ సంచలన తీర్పును వెలువరించారు. ఈ కేసులో మెట్‌పల్లి పోలీసులు నమోదు చేసిన నేరాన్ని అప్పటి డీఎస్పీలు గౌస్ బాబా, రవీంద్రరెడ్డి సమగ్రంగా దర్యాప్తు చేసి బలమైన సాక్ష్యాధారాలతో కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామకృష్ణారావు సమర్థవంతంగా వాదనలు వినిపించగా, కోర్టు అన్ని ఆధారాలను పరిశీలించి నిందితులను దోషులుగా నిర్ధారించింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ మహిళలు, యువతులు, బాలికలు తమపై జరిగే వేధింపులు, లైంగిక నేరాలు లేదా ఇతర అన్యాయాల విషయంలో ఎలాంటి భయం లేకుండా పోలీసులను సంప్రదించాలని సూచించారు. ప్రతి ఫిర్యాదుపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, నేరస్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ శిక్ష నుంచి తప్పించుకోలేరని స్పష్టం చేశారు. ఈ కేసులో సమర్థవంతంగా పనిచేసిన ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామకృష్ణారావు, దర్యాప్తు అధికారులు, అప్పటి ఎస్ఐ సదాకర్, సీఎంఎస్ ఎస్ఐ శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుల్ రంజిత్, సీఎంఎస్ కానిస్టేబుళ్లు ఎం. కిరణ్ కుమార్, శ్రీధర్, రాజు తదితరులను జిల్లా ఎస్పీ అభినందించారు.




# బలమైన భవిష్యత్తుకు బాల్యమే పునాది

- **ఉత్తమ సేవల అంగన్‌వాడీ సిబ్బందికి ఆగస్టు 15న సన్మానం**
- **వచ్చే నెల నుంచి అంగన్‌వాడీల్లో బ్రేక్‌ఫాస్ట్ పథకం**
- **మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సీతక్క**



**హైదరాబాద్, జూలై 15, సిరిన్యూస్ :**

చిన్నారులకు నాణ్యమైన పోషకాహారం, విద్య, సంరక్షణ అందిస్తేనే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించగలమని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతిపై మంత్రి సీతక్క సచివాలయంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ బలమైన భవిష్యత్తుకు బాల్యమే పునాది అన్నారు. 'మీ పిల్లలు, మనవరాళ్ల వయస్సు ఉన్న చిన్నారులే అంగన్‌వాడీ కేంద్రాలకు వస్తున్నారు.. వారిని సొంత పిల్లలుగా భావించి సేవ చేయాలి.. పిల్లలు అంగన్‌వాడీకి రావడం ఒక మెట్టు.. వారు హుషారుగా, ఆరోగ్యంగా ఎదగడం మరో ఎత్తు. వారి మేధాశక్తిని పెంచేలా మన సేవలు ఉండాలి' అని అధికారులకు సూచించారు. గతంలో ఉమ్మడి జిల్లాలు చాలా పెద్దగా ఉండేవని, ప్రస్తుతం చిన్న జిల్లాలు ఏర్పడినందున మారుమ□ల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని కూడా జిల్లా అధికారులు సందర్శించాలని మంత్రి ఆదేశించారు. డీడబ్ల్యూవోలు, సూపర్‌వైజర్లు భోజనం నాణ్యతను పరిశీలించేందుకు తరచూ అంగన్‌వాడీ కేంద్రాల్లో భోజనం చేయాలని సూచించారు. గుడ్లు, పప్పు, పాలు, ఇతర పోషకాహార పదార్థాల ఇండెంట్, సరఫరాలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని మంత్రి సీతక్క హెచ్చరించారు. 'మీకు నాణ్యమైన సరకులు రాకపోతే మాకు రిపోర్టు చేయండి.. పిల్లలకు నాణ్యమైన ఆహారం అందాలి.. గర్భిణులు, బాలింతల విషయంలోనూ ఎలాంటి రాజీ ఉండదు.. మంచి జరిగినా, లోపం ఉన్నా మీ అనుభవాలను మాకు తెలియజేయండి.. వాటి ఆధారంగా సేవలను మరింత మెరుగుపరుస్తాం' అని మంత్రి తెలిపారు. ఒకటి రెండు అంగన్‌వాడీ కేంద్రాల్లో నాసిరకం కోడిగుడ్లు సరఫరా చేశారని పత్రికల్లో వచ్చిన కథనాలను తీవ్రంగా పరిగణిస్తున్నామని, ఆయా వార్తలపై జిల్లా అధికారులు వెంటనే సమగ్ర నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. పైలట్ ప్రాజెక్టుగా భద్రాద్రి కొత్తగూడెం, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో అమలు చేస్తున్న బ్రేక్‌ఫాస్ట్ పథకం మంచి ఫలితాలు ఇస్తోందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమం వల్ల చిన్నారుల హాజరు పెరగడంతోపాటు వారి అభ్యాస సామర్థ్యం కూడా మెరుగుపడుతోందన్నారు. వచ్చే నెల నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆ పథకం అమలుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

**పిల్లల సంఖ్య పెరుగుదలపై నివేదికలు సిద్ధం చేయాలి**

'అమ్మ మాటఅంగన్‌వాడీ బాట' ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల సంఖ్య ఎంత మేర పెరిగిందో జిల్లాల వారీగా నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు. పాలు అందించడం వంటి నూతన కార్యక్రమాల ఫలితాలను కూడా క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయాలన్నారు. ఇప్పటికే ప్రభుత్వం మంజూరు చేసిన 2,500 నూతన అంగన్‌వాడీ భవనాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. అవసరాన్నిబట్టి భవిష్యత్తులో మరో 2,500 నుంచి 3,000 అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి చర్యలు చేపడతామని తెలిపారు. మంజూరైన భవనాలను నిర్దిష్ట గడువులో పూర్తి చేసి, ముఖ్యమంత్రి చేతుల మీదుగా రాష్ట్రవ్యాప్తంగా వర్చువల్ విధానంలో ఒకేసారి ప్రారంభించేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. విద్యుత్, తాగునీరు, టాయిలెట్లు, పైప్‌లైన్ నీటి కనెక్షన్ వంటి మౌలిక వసతులు తప్పనిసరిగా కల్పించాలని స్పష్టం చేశారు. వలస కార్మికుల పిల్లల కోసం కార్మిక శాఖ సహకారంతో మొబైల్ అంగన్‌వాడీలను ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. మిగిలిన ప్రాంతాల్లోనూ మొబైల్ అంగన్‌వాడీలను ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మారుమూల గుత్తికోయ గూడేల్లోని చిన్నారులకు కూడా పోషకాహారం, ఫీడింగ్ సేవలు పూర్తిస్థాయిలో అందాలని స్పష్టం చేశారు. ఏ ఒక్క చిన్నారి ప్రభుత్వ సేవలకు దూరం కాకూడదన్నారు. సిబ్బంది ప్రవర్తన, క్రమశిక్షణ ఆదర్శంగా ఉండాలని, పిల్లలతో ఎలా మాట్లాడాలి, ఎలా మెలగాలి, వారి మానసిక వికాసానికి ఎలా తోడ్పడాలనే అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అంగన్‌వాడీల్లో చిన్నారులకు రోజు వారి జీవితానికి అవసరమైన వివిధ అంశాలను పరిచయం చేస్తూ వారి మేధాశక్తి, గ్రహణ శక్తి పెంచేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. అంగన్‌వాడీ నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. ఇప్పటికే 12 జిల్లాల్లో నోటిఫికేషన్లు జారీ చేసి దరఖాస్తుల పరిశీలన కొనసాగుతోందని, ఒకటి రెండు రోజుల్లో మిగిలిన జిల్లాల్లోనూ నోటిఫికేషన్లు విడుదల చేయాలని సూచించారు. రాష్ట్రాన్ని బాల్య వివాహాల రహిత తెలంగాణగా తీర్చిదిద్దాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. మన పరిధిలో ఒక్క బాల్య వివాహం కూడా జరగకూడదు.. బాల్య వివాహాలు లేని రాష్ట్రంగా తెలంగాణ నిలవాలి అని స్పష్టం చేశారు. శిశు సంరక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడంతోపాటు దత్తత ప్రక్రియను వేగవంతం చేసి ప్రత్యేక దత్తత సంస్థల ఏర్పాటును త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

**బాగా పనిచేసే వారిని ఆగస్టు 15న సన్మానిద్దాం**

అంగన్‌వాడీ వ్యవస్థలో అంకితభావంతో పనిచేస్తున్న అధికారులు, టీచర్లు, ఆయాలను గుర్తించాలని మంత్రి సూచించారు. ఆగస్టు 15 నాటికి ఉత్తమ సేవలందిస్తున్న వారిని ఎంపిక చేసి సన్మానించేలా కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి జిల్లా నుంచి ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇద్దరు టీచర్లతో త్వరలో సమావేశమై వారి సమస్యలను వింటామని తెలిపారు. క్షేత్రస్థాయిలో బాగా పనిచేసే సిబ్బంది అనుభవాలు, సూచనలను స్వీకరించి వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని చెప్పారు. వచ్చే నెల 16, 17 తేదీల్లో మళ్లీ సమీక్షిస్తా. ఈ నెల రోజుల కాలాన్ని సవాలుగా తీసుకుని పనిచేయండి అని మంత్రి సీతక్క అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు బి.అపర్ణ, మర్రిపల్లి చందన, ప్రేమలతా అగర్వాల్, కంచర్ల వందనగౌడ్, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి శృతి ఓజా, టీజీ ఫుడ్స్ ఎండీ చంద్రశేఖర్ రెడ్డి, జాయింట్ డైరెక్టర్ మోతి, పంచాయతీరాజ్ ఈఎన్సీ జోగారెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# హుస్సేన్ సాగర్ ప్రాజెక్టులో ప్రదీప్ కన్‌స్ట్రక్షన్స్‌కు ఊరట

**హైదరాబాద్, జూలై 15, సిరిన్యూస్**

హైదరాబాద్‌లోని హుస్సేన్ సాగర్ పూర్తిస్థాయి నీటి మట్టం (ఎఫ్‌టీఎల్) పరిధిలో నిర్మాణాలకు సంబంధించిన వివాదంలో ప్రదీప్ కన్‌స్ట్రక్షన్స్‌కు తెలంగాణ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు సదరు నిర్మాణ ప్రాజెక్టుపై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దని ధర్మాసనం ఆదేశించింది.

సోమాజిగూడ నెక్లెస్ రోడ్డు సమీపంలో ప్రదీప్ కన్‌స్ట్రక్షన్స్ చేపట్టిన బహుళ అంతస్తుల భవనం ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉందని పేర్కొంటూ జీహెచ్ఎంసీ ఇటీవల షోకాజ్ నోటీసు జారీ చేసింది. దీనిని సవాల్ చేస్తూ సంస్థ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించింది. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు, కేసుపై తదుపరి విచారణ పూర్తయ్యే వరకు యథాతథ స్థితిని కొనసాగించాలని ఆదేశించింది. ప్రాజెక్టుపై ఎలాంటి కూల్చివేతలు లేదా ఇతర బలవంతపు చర్యలు చేపట్టవద్దని స్పష్టం చేసింది. అదే సమయంలో ఈ వ్యవహారానికి సంబంధించిన పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని జీహెచ్ఎంసీ తరఫు న్యాయవాదిని ధర్మాసనం ఆదేశించింది. జీహెచ్ఎంసీ చట్టంలోని సెక్షన్-450 ప్రకారం మంజూరు చేసిన భవన నిర్మాణ అనుమతులను ఎందుకు రద్దు చేయకూడదో వివరణ ఇవ్వాలని కోరుతూ జూలై 7న జీహెచ్ఎంసీ షోకాజ్ నోటీసు జారీ చేసింది. ఈ నోటీసును సవాల్ చేస్తూ ప్రదీప్ కన్‌స్ట్రక్షన్స్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు, తదుపరి విచారణ వరకు సంస్థకు తాత్కాలిక రక్షణ కల్పిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

# ఉమ్మడి ఖమ్మం రహదారులు అభివృద్ధి చేయండి

**ఖమ్మం, జూలై 15, సిరిన్యూస్ :**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి, ప్రయాణికుల భద్రత లక్ష్యంగా రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేతజౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర రోడ్డు రవాణా, రహదారులు, ఎంఎస్ఎంఈ శాఖ మంత్రి నితిన్ జైరాం గడ్కరీకి నాలుగు ప్రత్యేక లేఖలు రాశారు. ఖమ్మంఅశ్వారావుపేట రహదారి నాలుగు వరుసలుగా మార్పు, ఖమ్మం ఔటర్ బైపాస్‌లో మిగిలిన లింకు మంజూరు, కొత్తగూడెంపాల్వంచ పట్టణాలకు బైపాస్ నిర్మాణం, భద్రాచలం పట్టణానికి బైపాస్ మంజూరుపై ఈ లేఖల్లో ఆయన వివరించారు.

**భద్రాచలం పట్టణానికి బైపాస్**

ఏపీ, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర సహా పలు ఉత్తరాది రాష్ట్రాలను కలిపే జాతీయ రహదారి30 ప్రస్తుతం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం ఉన్న భద్రాచలం పట్టణం నడిబొడ్డు గుండా వెళ్తోందని మంత్రి తుమ్మల తెలిపారు. ఇసుక లారీలు, పారిశ్రామిక, వ్యవసాయ వాహనాలతో పాటు ఏటా భారీ సంఖ్యలో వచ్చే భక్తుల రద్దీ కలగలిసి తీవ్ర ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని వివరించారు. 10 కిలోమీటర్ల పరిధిలోనే తొమ్మిది ప్రమాద ప్రాంతాలు (బ్లాక్‌స్పాట్లు) ఏర్పడి, ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాన పండుగల సమయాల్లో ట్రాఫిక్ నియంత్రణ కోసం భారీ వాహనాలను గంటల తరబడి నిలిపివేయాల్సి రావడంతో భక్తులకు తీవ్ర అసౌకర్యం, సరుకు రవాణాకు ఆలస్యం, రవాణా ఖర్చులు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇటీవల భద్రాచలం కరకట్ట మీదుగా ప్రత్యామ్నాయ హైవే నిర్మాణ ప్రతిపాదన తెరపైకి వచ్చినా, దానికి రూ.120 కోట్ల భారీ వ్యయం అవుతుందని మంత్రి గుర్తుచేశారు. అదే భద్రాచలం పట్టణానికి ప్రత్యేక బైపాస్ రోడ్డు నిర్మిస్తే కేవలం రూ.25 కోట్లతోనే పూర్తి చేయవచ్చని, ఖర్చు తక్కువగా ఉండటమే కాకుండా శాశ్వత పరిష్కారం లభిస్తుందని వివరించారు. ఈ బైపాస్‌తో దీర్ఘకాలిక ట్రాఫిక్ రవాణాకు, ముఖ్యంగా భారీ వాణిజ్య వాహనాలకు పట్టణం గుండా వెళ్లే అవసరం తప్పుతుందని, భక్తులకు సురక్షిత, సౌకర్యవంతమైన ప్రయాణం లభిస్తుందని, ప్రమాదాలు గణనీయంగా తగ్గి, ప్రయాణ సమయం ఆదా అవుతుందని, సరుకు రవాణా మెరుగుపడి ప్రాంత పారిశ్రామిక, ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఎన్‌హెచ్ 30 వ్యూహాత్మక ప్రాధాన్యతను, భద్రాచలంలో రహదారి భద్రత అవసరాన్ని పరిగణనలోకి తీసుకుని బైపాస్ నిర్మాణానికి పరిపాలన, ఆర్థిక అనుమతులు తక్షణమే మంజూరు చేయాలని మంత్రి కోరారు.

**ఖమ్మం-అశ్వారావుపేట నాలుగు వరుసలు**

జాతీయ రహదారి 365బీబీలోని ఖమ్మంఅశ్వారావుపేట మార్గాన్ని, జాతీయ రహదారి 563లోని వరంగల్‌ఖమ్మం మార్గాన్ని తొలుత నాలుగు వరుసలుగా విస్తరించాలని ప్రతిపాదించినట్లు మంత్రి గుర్తుచేశారు. అయితే జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) ప్రస్తుత రహదారుల విస్తరణకు బదులు ఖమ్మందేవరపల్లి (365బీజీ), వరంగల్‌ఖమ్మం (163జీ) పేరుతో కొత్తగా గ్రీన్‌ఫీల్డ్ రహదారులను చేపట్టిందని తెలిపారు. దీంతో ప్రస్తుత 365బీబీ, 563 రహదారుల విస్తరణ పక్కనపెట్టినట్లు వివరించారు. ఖమ్మం, వెంకటాయపాలెం, తనికెళ్ల, కొణిజర్ల, పల్లిపాడు, వైరా, పినపాక, తల్లాడ, అంజనాపురం, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, గంగారం, మండలపల్లి, అశ్వారావుపేట తదితర జనావాసాల గుండా సాగే ఈ 122 కిలోమీటర్ల రహదారిపై ట్రాఫిక్ ఒత్తిడి కొనసాగుతుందని, సుమారు 40 బ్లాక్‌స్పాట్లు ఉండటంతోతరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు.

# ఆదిలాబాద్ సీసీఐని వెంటనే తెరిపించాలి

**హైదరాబాద్, జూలై 15, సిరిన్యూస్:**

ఆదిలాబాద్‌లోని సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ఫ్లాంట్‌ను వెంటనే తెరిపించాలని డిమాండ్ చేస్తూ కేంద్ర హెవీ ఇండస్ట్రీస్ శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామితో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇతర ముఖ్య నేతల బృందం భేటీ అయింది. ఈ సమావేశంలో సిసిఐ పునరుద్ధరణకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందని మంత్రి స్పష్టం చేశారన్నారు. సిసిఐ ప్లాంట్ పునః ప్రారంభం కావడానికి ఇప్పుడు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రోత్సాహం, చిత్తశుద్ధి ఎంతో అవసరమని కెటిఆర్ పేర్కొన్నారు. కేంద్రం అడిగిన వివరాలపై స్పందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్లాంట్ కోసం ఎలాంటి ప్రతిపాదనలు చేస్తుందో, ఎంత పెట్టుబడి పెడుతుందో వెంటనే బహిరంగంగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. మారుమూల ప్రాంతానికి చెందిన వేలాదిమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే ఈ సిసిఐ ప్లాంట్‌ను తిరిగి తెరిపించే వరకు బిఆర్ఎస్ పార్టీ తన పోరాటాన్ని నిరంతరం కొనసాగిస్తుందని నేతలు స్పష్టం చేశారు. కేటీఆర్ నేతృత్వంలో మాజీ మంత్రి జోగురామన్న, రాజ్యసభ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ వద్దిరాజు రవిచంద్ర నేతృత్వంలో సిసిఐ సాధన సమితి సభ్యుల బృందం ఈరోజు కేంద్ర హెవీ ఇండస్ట్రీస్ శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామిని కలిసి వినతిపత్రం సమర్పించింది. దాదాపు అరగంట సేపు సాగిన ఈ సమావేశంలో ప్లాంట్ పునరుద్ధరణకు ఉన్న అవకాశాలు, ఎదురవుతున్న ఆటంకాలపై క్షుణ్ణంగా చర్చించారు. 1980వ దశకంలో ఏర్పాటైన ఆదిలాబాద్ సిసిఐ ప్లాంట్ ఒకప్పుడు 6000 మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి కల్పించి ఆ ప్రాంతానికి జీవనాధారంగా నిలిచిందని గుర్తుచేశారు. ఇక్కడ రాబోయే 100 సంవత్సరాలకు సరిపడా లైమ్‌స్టోన్ (సున్నపురాయి) నిల్వలు పుష్కలంగా అందుబాటులో ఉన్నాయని, 4 లక్షల మెట్రిక్ టన్నుల కెపాసిటీ గల ఈ ఫ్లాంట్‌ను తిరిగి విజయవంతంగా నడపడానికి అన్ని రకాల అవకాశాలు సంపూర్ణంగా ఉన్నాయనే విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. 2019 పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో అప్పటి కేంద్ర హోంశాఖ మంత్రి శ్రీ అమిత్ షా, సహాయ మంత్రి శ్రీ హన్సరాజ్ గంగారామ్ ఈ ఫ్లాంట్‌ను తప్పకుండా తెరిపిస్తామని స్వయంగా హామీ ఇచ్చారని, కానీ నేడు క్షేత్రస్థాయిలో దీన్ని తెరిపించాల్సింది పోయి తుక్కు (స్క్రాప్) కింద మార్చి విక్రయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని కెటిఆర్ తెలిపారు. ఇక్కడ రూ.2000 కోట్ల పెట్టుబడితో సరికొత్త ఫ్యాక్టరీని పెట్టినట్టయితే బాగుంటుందని కేంద్ర మంత్రి అభిప్రాయపడ్డారు. ప్లాంట్ పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వమే ప్రధాన ఆటంకంగా మారిందని నేతలు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా భారత రాష్ట్ర సమితి అనేక సందర్భాల్లో చేసిన ఒత్తిడి ఫలితంగా సిసిఐ ఆదిలాబాద్ పునరుద్ధరణ పైన సానుకూలంగా ఉన్నట్టు కేటీఆర్ తెలిపారు. అయితే సిసిఐ పునరుద్ధరణ కోసం గత ఏడాది కాలంగా కేంద్రం ఇన్సెంటివ్స్, పవర్ సబ్సిడీ, క్యాపిటల్ సబ్సిడీ, జిఎస్‌టి మినహాయింపులపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు కోరుతున్నాస్టేట్ గవర్నమెంట్ స్పందించకుండా విషయాలను దాటవేస్తోందని, మైనింగ్ లీజ్ పొడిగించడానికి ముందుకు రావడం లేదని కేంద్ర మంత్రి స్పష్టం చేసినట్లు కేటీఆర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా ఉండి అదిలాబాద్ జిల్లా ప్రజలంతా దశాబ్దాలుగా డిమాండ్ చేస్తున్న సిసిఐ పునరుద్ధరణపై కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్య పూరిత వైఖరిపై కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే వెంటనే సిసిఐ పునరుద్ధరణ కోసం ప్రభుత్వం తరఫున పెట్టుబడి ప్రణాళికలను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు.

# మునిపల్లి ఎస్ఐ అరవింద్‌కు ఘన సన్మానం



**మునిపల్లి, జూలై 15 (సిరి న్యూస్):**

మునిపల్లి మండలానికి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ అరవింద్‌ను తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్ మర్యాదపూర్వకంగా సన్మానించారు.ఈ సందర్భంగా రమేష్ యాదవ్ మాట్లాడుతూ, బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజుల్లోనే మండలంలో న్యూసెన్స్‌కు పాల్పడుతున్న మందుబాబులపై కఠిన చర్యలు తీసుకుని లా అండ్ ఆర్డర్‌ను అదుపులోకి తీసుకురావడం అభినందనీయ మన్నారు. ఇదే స్ఫూర్తితో మండలంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రజలకు భద్రత కల్పించేలా చర్యలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్పీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రకృతి సహజ పంటలు పండించాలి



**తూప్రాన్ జులై 15 సిరి న్యూస్**

తూప్రాన్ మండల పరిధిలో ని మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో వాసన్ స్వచ్ఛంద సంస్థ టాటా గ్రూపు వారి సహకారంతో ప్రకృతి వ్యవసాయ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా బుధవారం తూప్రాన్ ఎంపీడీవో శాలిక సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ ప్రారంభించారు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు దృష్టి మళ్లించాలని ఎంపీడీవో శాలిక సూచించారు అధిక దిగుబడుల కోసం విషపూరితమైన రసాయన ఎరువులతో కూడిన పంటలను పండించి మన ఆరోగ్యాలను మనమే పాడు చేసుకుంటున్నామని గో ఆధారిత వ్యవసాయము భవిష్యత్ మానవ మునగడకు ఎంతో అవసరమని సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్వామి పంచాయతీ కార్యదర్శి మహేశ్వరి వాసన్ కోఆర్డినేటర్లు వినయ్ బసవరాజు టీచర్లు ఐకేపీ వివో ఏ రైతులు పాల్గొన్నారు

# సీఎంఆర్ఎఫ్ పథకం నిరుపేదలకు వరం

## దుద్దెడలో చెక్కుల పంపిణీ



**గజ్వేల్ జులై 15(సిరి న్యూస్)**

కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను బిఆర్ఎస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ ,మా జీ సర్పంచుల పోరం అధ్యక్షుడు పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్, మాజీ మండల యువజన అధ్యక్షుడు గోనే శ్రీనివాస్ లతో కలిసి ఆరుగురు లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు లబ్ది పొందినవారు మీసం నర్సింలు (₹46,500), పిల్లి అనిల్ కుమార్ (₹26,000), బైరి యాదగిరి (₹14,500), జక్కుల మల్లయ్య (₹10,500), చిలుముల ప్రియాంక (₹11,000), పేర్ల కవిత (₹12,000)అనంతరంనూనె కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు సీఎంఆర్ఎఫ్ అందుబాటులో లేకపోయిందని, కేసీఆర్ నాయకత్వంలో ఈ పథకం ద్వారా పేదలకు వైద్య సహాయం అందుతోందని . అలాగే ప్రస్తుతం ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ నిధులు తక్కువగా కేటాయిస్తోందని, కనీసం బిల్లులలో 50% అయినా ఇవ్వాలని సీఎంఆర్ఎఫ్ పేదలకు గొప్ప వరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చిక్కుడు బాను ముదిరాజ్, పల్లె బాబు, ఎండి మగ్దుమ్, పబ్బోజు వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# బండి రమేష్ జన్మదినం..కాంగ్రెస్ లో సందడి..

- బండి రమేష్ జన్మదిన వేడుకలు ఘనం..
- ఓల్డ్ బోయిన్‌పల్లిలో కాంగ్రెస్ శ్రేణుల సందడి..
- బండి రమేష్ సేవలను కొనియాడిన అరవింద్ కిషోర్ నాయుడు..
- నాయకులు, కార్యకర్తలతో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జులై 15:**

కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ జన్మదిన వేడుకలు ఓల్డ్ బోయిన్‌పల్లి 262వ డివిజన్‌లో ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అరవింద్ కిషోర్ నాయుడు అలియాస్ సన్నీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి బండి రమేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా అరవింద్ కిషోర్ నాయుడు మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారమే బండి రమేష్ రాజకీయ లక్ష్యమని, ప్రజల కోసం నిరంతరం అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్న నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తూ ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తున్న బండి రమేష్ నాయకత్వం పార్టీకి మరింత బలాన్ని చేకూరుస్తోందని పేర్కొన్నారు.



ప్రజాసేవలో మరెన్నో విజయాలు సాధిస్తూ ఆయురారోగ్యాలతో దీర్ఘకాలం ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షిస్తూ బండి రమేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో ఏఎంసీ డైరెక్టర్ నల్లోల రాజేందర్, మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కిరణ్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నూచు శివ.యాదవ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మి , బీసీ సెల్ అధ్యక్షుడు శ్రీరాములు, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సతీష్ పటేల్, ఆదిల్ పఠాన్, కుమారస్వామి, రాహుల్ రాజ్ శేఖర్, శ్రావణి, రోహిణి, ప్రగతి, శివతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# జూలై 18న బీఆర్ఎస్ యువ సంగ్రామ సదస్సు..

- పటాన్‌చెరు నుంచి 5 వేల మంది యువత తరలింపు..
- నిరుద్యోగ హామీల అమలులో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్‌చెరు, జూలై 15 (సిరి న్యూస్):**



ఎన్నికల ముందు నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఈ నెల 18న హైదరాబాద్‌లో నిర్వహించనున్న యువ సంగ్రామ సదస్సుకు పటాన్‌చెరు నియోజకవర్గం నుంచి ఐదు వేల మంది యువత హాజరవుతారని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అదే సమయంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి, ప్రతి అర్హ ఓటరు దరఖాస్తు పూర్తి చేసేలా పార్టీ శ్రేణులు పనిచేయాలని సూచించారు.బుధవారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన నిరుద్యోగ డిక్లరేషన్లోని హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎమ్మెల్యే ఆరోపించారు. అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఉద్యోగాల భర్తీ, ఉపాధి కల్పన, ఫీజు రీయింబర్స్‌మెంట్ తదితర హామీలు అమలు కాలేదని విమర్శించారు. నిరుద్యోగ యువత, రైతులు, మహిళలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపిస్తూ, ఈ హామీల అమలే యువ సంగ్రామ సదస్సు ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.పటాన్‌చెరు నియోజకవర్గంలోని అన్ని మున్సిపాలిటీలు, డివిజన్లు, గ్రామాల నుంచి సుమారు ఐదు వేల మంది యువత సదస్సులో పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ప్రక్రియపై స్పందించిన ఎమ్మెల్యే, ఇప్పటి వరకు దరఖాస్తులు పూర్తి చేయని అర్హులైన ప్రతి ఓటరిని కలిసి దరఖాస్తులు పూర్తి చేసేలా అవగాహన కల్పించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో పటాన్‌చెరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 28న జరగబోయే సాంస్కృతిక బోనాల జాతర పోస్టర్ ను ఆవిష్కరించిన

- సీజీఎన్ కల్చరల్ అసోసియేషన్ బృందం.

**కొంపల్లి. జులై. 15 (సిరి న్యూస్).**

తెలంగాణ ఆషాఢ మాస బోనాల జాతర సంప్రదాయాలను కనులపండువగా నిర్వహించాలని ఈ నెల 28న సీజీఎన్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఆర్గనైజర్ సందీప్ నేతృత్వంలో భారీ సాంస్కృతిక బోనాల జాతర నిర్వహించనున్నట్లు అసోసియేషన్ వ్యవస్థాపకుడు సందీప్ తెలిపారు.ఈ రోజు కొంపల్లిలోని ఏఎంఆర్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు చేరవేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. బోనాల జాతర విశిష్టతను ప్రతిబింబించేలా సంప్రదాయ బోనాలు, పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల ప్రదర్శనలు, డప్పు వాయిద్యాలు, జానపద కళారూపాలు, సాంస్కృతిక ప్రదర్శనలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.అలాగే తెలంగాణ రాష్ట్ర గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించే ఈ జాతరను కొంపల్లి పరిసర ప్రాంతాలలోని ప్రజలు,యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సాంస్కృతిక బోనాల జాతరను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సందీప్ తో పాటు,హేమంత్, కార్తీక్, మహేష్, నందిని.మమతా,సునీత. చంద్ర శేఖర్. అనిల్.తదితరులు పాల్గొన్నారు.



# గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన వెల్దుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులు

**వెల్దుర్తి, జూలై 15, (సిరి న్యూస్ ):**




మెదక్ జిల్లా వెల్దుర్తిలోని శ్రీమతి రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులు అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటుతూ గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించి కళాశాలకు, జిల్లాకు గర్వకారణంగా నిలిచారు.కళాశాలలో ద్వితీయ సంవత్సరం సీఈసీ చదువుతున్న సంద్రీ నైనిషా (వెల్దుర్తి), ఎర్రోళ్ల వైష్ణవి శేరిలా 2026 ఏప్రిల్ 26న హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో నిర్వహించిన అంతర్జాతీయ కరాటే మహోత్సవంలో పాల్గొని గిన్నిస్ వరల్డ్ రికార్డును సొంతం చేసుకున్నారు.ఈ ప్రతిష్ఠాత్మక పోటీల్లో వివిధ దేశాలకు చెందిన సుమారు 1,500 మంది కరాటే క్రీడాకారులు పాల్గొనగా, తెలంగాణ రాష్ట్రం తరఫున పాల్గొన్న వెల్దుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులు తమ అద్భుత ప్రతిభతో ప్రత్యేక గుర్తింపు పొందడం విశేషం.విద్యార్థినుల ఈ అరుదైన విజయాన్ని గుర్తిస్తూ మెదక్ జిల్లా జాయింట్ కలెక్టర్ నాగేష్, తూప్రాన్ డీఎస్పీ జే. నరేందర్ గౌడ్, ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి మాధవి వారిని ఘనంగా సన్మానించి అభినందించారు.అనంతరం కళాశాలలో నిర్వహించిన ప్రత్యేక అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి. శ్రీనివాసులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది విద్యార్థినులను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వారి విజయాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడలు, ఇతర రంగాల్లోనూ ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# బీఎల్‌వోలు, బీఎల్ఏల సమన్వయంతో ఓటర్ల నమోదు

## ఐలేష్

**రామచంద్రపురం, జూలై 15 (సిరి న్యూస్):**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా నాలుగో రోజు రామచంద్రపురం పట్టణంలో ఓటరు నమోదు ప్రక్రియ కొనసాగింది. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఐలేష్ ఆధ్వర్యంలో బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్‌వోలు), బీఆర్ఎస్ బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) సమన్వయంతో ప్రత్యేక ఏర్పాట్లు చేసి ఓటర్ల నమోదు ప్రక్రియ నిర్వహించారు.ఈ సందర్భంగా అర్హులైన ఓటర్లు ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొని తమ నమోదు పూర్తి చేసుకునేలా చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఊరెళ్ల రాజు, సీనియర్ నాయకులు అల్లూరి సూర్యప్రకాశ్, ఎర్ర మల్లి, మల్లారెడ్డి, రెబల్ రవి, సిద్ధుతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రెండు లారీలను సీజ్ చేసిన పోలీసులు

## పరిమితికి మించి లోడ్ కారణం

**నర్సాపూర్ జూలై 15 (సిరి న్యూస్)**

పరిమితికి మించి కంకరతో ఓవర్ లోడ్ తో వెళ్తున్న రెండు లారీలను పట్టుకొని తనిఖీలు చేసి జరిమానా విధించిన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం నర్సాపూర్ చౌరస్తా లో అధిక లోడుతో వెళ్తున్న రెండు లారీలను పట్టుకొని తనిఖీ చేయగా 14 టన్నుల సామర్థ్యం ఉంటే 20 టన్నులు ఉండడంతో పరితిమికి మించి రవాణా చేస్తున్నారు అధిక లోడుతో రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని రోడ్లపై కంకర రాళ్లు పడడంతో వాహనాలకు ఇబ్బంది ఉంటుది అధిక లోడ్ వెళ్తున్న వాహనాలు కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తున్నాము మోటార్ వెహికల్ నిబంధనలకు లోబడి వాహనాలు నడపాలని రవాణా శాఖ ఇచ్చిన అనుమతులకు లోబడి రోడ్లపై వాహనాలు నడపాలని సూచించారు.



# తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్పర్సన్ బండి రమేష్ ఘనంగా జన్మదిన వేడుకలు!!

- **తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లూరి హన్మంత్ రావు!!**

**శివ్వంపేట జులై 15 ( సిరి న్యూస్ )**



సౌమ్య శీలి, మృదు స్వభావి, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్పర్సన్ బండి రమేష్ సమీప భవిష్యత్తులోనే ఉన్నతమైన పదవి చేపట్టాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుడిని కోరుకుంటున్నట్లు తెలంగాణ సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు, తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లూరి హన్మంత్ రావు పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలోని కూకట్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఎన్ కే ఎన్ ఆర్ గార్డెన్ లో వేలాది మందిగా తరలివచ్చిన అభిమానులు, వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు, శ్రేణులు, బంధువుల సమక్షంలో అభిమానుల కేరింతల మధ్య బుధవారం తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్ పర్సన్, టీపీసీ సీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ జన్మదిన వేడుకలు అట్టహాసంగా అంగరంగా వైభవంగా జరిగాయి. ఈ జన్మ దిన వేడుకలకు తెలంగాణ సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాల్ అలాగే మల్టీ ప్లెక్సెస్ వ్యాపార భాగా స్వామి అయిన కల్లూరి హనుమంత్ రావు, మరో వ్యాపార భాగస్వామి తేరాల విరుపక్షా, వారి ఉమ్మడి స్నేహితుడు, బండి రమేష్ ముఖ్య అనుచరుడు రఘునాథ్ రెడ్డి తదితర పెద్దమనుషులు బండి రమేష్ జన్మదిన వేడుకలు హాజరై పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. భగవంతుని అనుగ్రహం తో బండి రమేష్ నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. ఆ తర్వాత ఏర్పాటుచేసిన భారీ కేకును ఆయన పలు రాజకీయ పక్షాల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, అభిమానుల కోలాహలం, పటాకుల భారీ శబ్దాల మధ్యాన, బెలూన్లు ఎగరవేసి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యాక్షులు, కూకట్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ తనకు పదవి రావడం గొప్పతనం కాదని ఇచ్చిన పదవికి వన్నె తీసుకు వచ్చే విధంగా పనిచేస్తానన్నారు. కమ్మ సామాజిక వర్గమే కాదు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ముందుకు వెళ్లేందుకు తన వంతు తోడ్పాటున అందిస్తానని బండి రమేష్ పునరుద్ఘాటించారు. ఈ జన్మదినం కార్యక్రమంలో బండి రమేష్ కుటుంబ సభ్యులు పలు రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆయన అభిమానులు వేలాదిగా పాల్గొన్నారు.

# పటాన్‌చెరులో జిల్లా ఎస్పీ వార్షిక తనిఖీలు..

- **డీఎస్పీ కార్యాలయం, బీడీఎల్ పోలీస్ స్టేషన్ సందర్శన..**
- **తీవ్ర నేరాల దర్యాప్తు, ట్రాఫిక్ నియంత్రణపై ఆదేశాలు..**

**పటాన్‌చెరు, జూలై 15 (సిరి న్యూస్):**




వార్షిక తనిఖీల్లో భాగంగా సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ బుధవారం పటాన్‌చెరు డీఎస్పీ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయ రికార్డులు, తీవ్ర నేరాలకు సంబంధించిన కేసులను పరిశీలించారు. అనంతరం డీఎస్పీ ప్రభాకర్‌తో కలిసి కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. తర్వాత బీడీఎల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, పోక్సో, అత్యాచార, డౌరీ డెత్ కేసుల్లో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పటాన్‌చెరు సబ్‌డివిజన్‌లో ట్రాఫిక్ సమస్యలు, ఆస్తి సంబంధిత నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. బీట్ విధులను పటిష్టం చేయడంతో పాటు ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు.నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేందుకు కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని, సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు.డీఎస్పీ కార్యాలయం, బీడీఎల్ పోలీస్ స్టేషన్‌లో రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరు సంతృప్తికరంగా ఉన్నాయని పేర్కొన్న జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అధికారులు, సిబ్బందిని అభినందించారు.

# మయూరి నగర్‌లో సీసీ రోడ్ల పనులు వెంటనే ప్రారంభించాలి..

- **స్థానికుల ఫిర్యాదుతో పర్యటించిన మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్.**

**రామచంద్రపురం, జూలై 15 (సిరి న్యూస్):**



రామచంద్రపురం డివిజన్ పరిధిలోని మయూరి నగర్‌లో మంజూరైన సీసీ రోడ్ల పనులు నెలలు గడిచినా ప్రారంభం కాకపోవడంతో స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ బుధవారం కాలనీలో పర్యటించి సమస్యను పరిశీలించారు.కాలనీలోని రోడ్ల పరిస్థితిని పరిశీలించిన అనంతరం సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడిన ఆయన, మంజూరైన సీసీ రోడ్ల పనులను ఆలస్యం చేయకుండా వెంటనే ప్రారంభించాలని సూచించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పనులను వేగవంతం చేయాలని కోరారు.గతంలో మంజూరైన అభివృద్ధి పనులు ఇప్పటికీ ప్రారంభం కాకపోవడంతో గుంతలమయమైన రోడ్లపై రాకపోకలు తీవ్రంగా ఇబ్బందికరంగా మారాయని కాలనీ అధ్యక్షుడు మాధవరెడ్డి, కార్యవర్గ సభ్యులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు.సమస్యపై వెంటనే స్పందించి అధికారులతో మాట్లాడిన బూరుగడ్డ పుష్పనగేష్‌కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డా... మృత్యు కుహరమా ?

- **గుంతల గండం.. ప్రాణాలతో చెలగాటం**
- **స్కూల్ పిల్లల భద్రత ప్రశ్నార్థకం ?**
- **నిద్రావస్థలో మున్సిపల్ కార్పొరేషన్**
- **మౌనం వహిస్తున్న నాయకులు**
- **ప్రజల ప్రాణాల కంటే రాజకీయాలే ముఖ్యమా.?**
- **గుంతలు పూడ్చలేని పాలనపై ప్రజల ఆగ్రహం**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 15 ( సిరి న్యూస్ )**





కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ఓల్డ్ బోయిన్‌పల్లి 262వ డివిజన్ పరిధిలోని ఆర్ఆర్ నగర్ రహదారి గుంతలతో ప్రమాదకరంగా మారింది. ప్రజలు ప్రతిరోజూ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్నా మున్సిపల్ కార్పొరేషన్ ఇంజినీరింగ్ అధికారులు, సంబంధిత సర్కిల్ అధికారులు, డిప్యూటీ కమిషనర్ కార్యాలయం స్పందించకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ప్రతిరోజూ ఉదయం 8 గంటల సమయంలో ఈ రహదారిపై స్కూల్ విద్యార్థులను తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలపై తీసుకెళ్తుంటారు. అదే సమయంలో ఉద్యోగులు, వ్యాపారులు, వృద్ధులు, మహిళలు, స్కూల్ బస్సులు, ఆటోలు, కార్లు ఈ రహదారిపై భారీ సంఖ్యలో ప్రయాణిస్తుంటాయి. రోడ్డుకు మధ్యలో ఏర్పడిన గుంతలను తప్పించుకునే క్రమంలో వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది.స్థానికుల ఆరోపణల ప్రకారం, పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు నాయకులు స్పందించలేదు. గుంతలు రోజురోజుకూ పెద్దవవుతున్నా తాత్కాలిక మరమ్మతులు కూడా చేపట్టకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి కారణమైంది.అంతేకాదు, ప్రజల ఓట్లతో వరుసగా మూడు పర్యాయాలు గెలిచి కార్పొరేటర్‌గా పనిచేసిన ప్రజాప్రతినిధి ప్రస్తుతం మాజీ కార్పొరేటర్‌గా ఉన్నప్పటికీ, స్థానిక సమస్యలపై స్పందించకపోవడం పట్ల కూడా ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి హామీలు ఇచ్చి, ఇప్పుడు ప్రజలు ఇబ్బందులు పడుతున్నా కనీసం అధికారులపై ఒత్తిడి తీసుకురాకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. స్థానిక రాజకీయ పార్టీలు కాంగ్రెస్, బిజెపి నాయకులు కూడా ప్రజల సమస్యలను కేవలం సమావేశాలు, ఫోటోలకు మాత్రమే పరిమితం చేసి, రహదారుల దుస్థితిపై నోరు మెదపడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ గుంతలను చూసి కూడా స్పందించకపోవడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని మండిపడుతున్నారు. పన్నులు మాత్రం సమయానికి వసూలు చేస్తారు.కానీ రోడ్ల నిర్వహణలో ఎందుకు నిర్లక్ష్యం.? ప్రమాదం జరిగి ప్రాణాలు పోయిన తర్వాతే అధికారులు, నాయకులు స్పందిస్తారా? అంటూ ప్రజలు నిలదీస్తున్నారు. ప్రజల భద్రతను పూర్తిగా గాలికొదిలేసిన సంబంధిత అధికారులపై మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. వెంటనే రహదారిని పూర్తిస్థాయిలో మరమ్మతు చేసి, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. లేకపోతే ప్రజలతో కలిసి పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరిస్తున్నారు.



# ఎస్ఐఆర్ ఫారాల పూర్తి కోసం క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ నాయకుల పరిశీలన

**మునిపల్లి, జూలై 15 (సిరి న్యూస్):**



రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు మునిపల్లి మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కంకోల్ గ్రామంలో మండల అధ్యక్షుడు సతీష్ కుమార్, మండల ఉపాధ్యక్షుడు రసూల్ పటేల్, మైనారిటీ అధ్యక్షుడు ఇస్మాయిల్ పటేల్, సర్పంచ్ మమతా నగేష్, ఉప సర్పంచ్ అఫ్సర్, మాజీ ఉప సర్పంచ్ రమేష్, ఏఎంసీ డైరెక్టర్ మహేష్, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ కలీం పాషా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలు, నాయకులతో సమావేశమైన వారు ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఫారాల భర్తీలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే పార్టీ నాయకులను సంప్రదించాలని, చదువుకున్న యువత ప్రజలకు సహకరించాలని కోరారు. అనంతరం చీలపల్లి, మక్తకాసారం, గార్లపల్లి, పిల్లోడి, తాటిపల్లి, పెద్దచల్‌మెడ, మొగుదంపల్లి, లింగంపల్లి, కంకోల్ తదితర గ్రామాలను సందర్శించి ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ పురోగతిని సమీక్షించారు.

# గీతంలో ఇండస్ట్రియల్ ఫార్మసీ ఎం.ఫార్మ్‌కు పీసీఐ ఆమోదం..

## 2026-27 విద్యా సంవత్సరం నుంచి కొత్త కోర్సు ప్రారంభం

**పటాన్చెరు, జూలై 15 (సిరి న్యూస్):**

గీతం డీమ్డ్ టు బీ యూనివర్సిటీ, హైదరాబాద్‌లోని స్కూల్ ఆఫ్ ఫార్మసీలో 2026–27 విద్యా సంవత్సరం నుంచి ఇండస్ట్రియల్ ఫార్మసీలో ఎం.ఫార్మ్ కోర్సు ప్రారంభించేందుకు భారత ఫార్మసీ కౌన్సిల్ (పీసీఐ) ఆమోదం తెలిపింది. ఈ కోర్సు ప్రారంభంతో ఫార్మసీ రంగంలో ఉన్నత విద్యకు మరింత ఊతం లభించడంతో పాటు, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం కలిగిన ఫార్మసీ నిపుణులను తీర్చిదిద్దేందుకు అవకాశం కలుగుతుందని స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శివకుమార్ తెలిపారు.ఈ కొత్త కోర్సు ద్వారా విద్యార్థులకు ఆధునిక ఫార్మాస్యూటికల్ పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక నైపుణ్యాలు, పరిశ్రమ ఆధారిత శిక్షణ అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.స్కూల్ ఆఫ్ ఫార్మసీ నాణ్యమైన బోధన, పరిశోధన, ఆవిష్కరణలతో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతోందని, ఎన్ఐఆర్ఎఫ్–2025 ర్యాంకింగ్స్‌లో ఫార్మసీ విభాగంలో 33వ ర్యాంకు సాధించడం సంస్థ విద్యా ప్రమాణాలకు నిదర్శనమని తెలిపారు.ఇండస్ట్రియల్ ఫార్మసీలో ఎం.ఫార్మ్ కోర్సు ప్రారంభం ద్వారా ఫార్మాస్యూటికల్ పరిశ్రమ అవసరాలను తీర్చగల నైపుణ్యం కలిగిన ఫార్మసీ నిపుణులను తయారు చేయాలనే గీతం లక్ష్యాన్ని మరింత బలోపేతం చేసినట్లు ప్రొఫెసర్ శివకుమార్ తెలిపారు.

# వెల్దుర్తిలో ఎస్ ఐ ఆర్ పనులు తనిఖీ చేసిన ఎమ్మార్వో



**వెల్దుర్తి,జూలై 15, (సిరి న్యూస్) :**

వెల్దుర్తి మండల కేంద్రంతోపాటు, కుక్కునూర్, మంగల్ పర్తి, గ్రామలలో ఎస్.ఐ.ఆర్ పనులను తహసిల్దార్ విజయలక్ష్మి ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వెల్దుర్తి , కుకునూర్,గ్రామంలో జరుగుతున్న ఎస్ఐఆర్ పనుల గురించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు సలహాలు తెలియజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ఇట్టి SIR సర్వే 20.07.2026 వరకు పూర్తి చేయవలెను అని బి ఎల్ ఓ లకుసూచించారు. ఎస్ ఐ ఆర్ సర్వే భాగంగా అందరు సర్పంచ్, లు ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్స్,అందరు సహాకరించి ఓటరు జాబితాలో యున్న అందరు SIR ఫారంలను నింపి ఆన్ లైన్ పూర్తి చేయుటకొరకు అందరు సహాకరించగలరు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నర్సింగ్ యాదవ్, జిపిఓ లక్ష్మణ్ , ఆయా గ్రామాల బిఎల్వోలు, పాల్గొన్నారు.

# SIR సర్వేను 100 శాతం పూర్తి చేసిన

## బీఎల్ఓ శ్యామలకు ఘన సన్మానం..



**రామాయంపేట, జూలై 15 (సిరి న్యూస్)**

మెదక్ జిల్లా రామాయంపేట మండలం రాయిలాపూర్ గ్రామానికి చెందిన బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్ఓ) శ్యామలను అధికారులు ఘనంగా సన్మానించారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) కార్యక్రమంలో భాగంగా సమగ్ర ఓటరు జాబితా సర్వేను 100 శాతం పూర్తి చేసినందుకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఆమెను బుధవారం నాడు అభినందించి శాలువాతో సత్కరించారు.పోలింగ్ స్టేషన్ నంబర్ 114 పరిధిలో మొత్తం 695 మంది ఓటర్ల వివరాలను విజయవంతంగా డిజిటలైజేషన్ పూర్తి చేసిన శ్యామల సేవలను అధికారులు ప్రశంసించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రతి అర్హుడైన ఓటరు ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొని తమ ఓటరు వివరాలను సరిచేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రజనీ కుమారి, ఎంపీడీవో షాజీలోద్దీన్, డిప్యూటీ తహసీల్దార్ నవీన్ కుమార్, గ్రామ సర్పంచ్ గట్టు సుశీల, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ గౌస్, నాయకులు గట్టు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# సర్ ప్రక్రియను పకడ్బందీగా అమలు చేయాలి.

- మెదక్ జిల్లాలో 67.08 సర్ ప్రక్రియ నమోదు
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.




**మెదక్ జూలై,15(సిరి న్యూస్)**

జిల్లాలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బుధవారం అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,మెదక్ జిల్లాలో ఇప్పటి వరకు 67.06 శాతం సర్ నమోదు అయిందన్నారు.అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా, అనర్హుల పేర్లు తొలగించే ప్రక్రియను నిబంధనల మేరకు నిర్వహించాలని సూచించారు. ఇంటింటి సర్వే, ఫీల్డ్ వెరిఫికేషన్, దరఖాస్తుల పరిశీలన వంటి ప్రతిదశను అత్యంత జాగ్రత్తగా చేపట్టాలని తెలిపారు.బూత్ స్థాయి అధికారులు తమ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి, ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అందిన దరఖాస్తులను ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. ఓటరు జాబితా స్వచ్ఛతను కాపాడేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం కొనసాగిస్తూ పూర్తి పారదర్శకతతో విధులు నిర్వహించాలని సూచించారు.ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులను తప్పనిసరిగా పాటించాలని, ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# హల్దీ ప్రాజెక్టుకు కొండపోచమ్మ సాగర్ నుంచి నీరు విడుదల చేయాలి..





## బీఆర్ఎస్ డిమాండ్

**వెల్దుర్తి , జూలై 15, (సిరి న్యూస్):**

హల్దీ పరివాహక ప్రాంతంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రైతుల పంటలను కాపాడేందుకు కొండపోచమ్మ సాగర్ నుంచి హల్దీ ప్రాజెక్టులోకి తక్షణమే సాగునీటిని విడుదల చేయాలని బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు బుధవారం వెల్దుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వంచ భూపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణ గౌడ్, మాట్లాడుతూ, ఆశగా సాగు చేసిన పంటలు వర్షాల లేమితో ఎండిపోయే పరిస్థితులు నెలకొన్నాయని, రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నప్పటికీ ప్రభుత్వం ఇప్పటికీ స్పందించకపోవడం విచారకరమని అన్నారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని అత్యవసరంగా హల్దీ ప్రాజెక్టుకు నీటిని విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ పాలనలో సాగునీటి రంగానికి పెద్దపీట వేసి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అనేక చర్యలు చేపట్టామని పేర్కొన్న నాయకులు, ప్రస్తుతం రైతుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. రైతుల పంటలను కాపాడేందుకు ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని కోరారు.అనంతరం బీఆర్ఎస్ నాయకులు గజ్వేల్‌కు వెళ్లి ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డిని కలిసి హల్దీ ప్రాంత పరిస్థితిని వివరించనున్నట్లు తెలిపారు. అలాగే కొండపోచమ్మ సాగర్‌ను సందర్శించి అక్కడి నీటి నిల్వలను పరిశీలించి, రైతులకు సాగునీరు అందించే అంశంపై చర్చించనున్నట్లు వెల్లడించారు.ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కృష్ణ గౌడ్, నాయకులు తోట నరసింహులు, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు రంగి కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, వెల్దుర్తి ఉపసర్పంచ్ శ్రవణ్ కుమార్, మెల్లూరు సర్పంచి రంగారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు శాకారం శ్రీనివాస్ గౌడ్,పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రస్తుత సర్పంచులు, కార్యకర్తలు, రైతు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం

- 132/33 కేవీ సబ్‌స్టేషన్లలో మరమ్మత్తుల పనులు
- ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేత

**గుమ్మడిదల, జూలై 15 (సిరి న్యూస్):**

132/33 కేవీ సబ్‌స్టేషన్లలో నిర్వహించే మరమ్మత్తుల పనుల కారణంగా ఈనెల 16వ తేదీ నాడు ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 2.00 గంటల వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు గుమ్మడిదల ఏడీఈ దుర్గ ప్రసాద్ తెలిపారు. గుమ్మడిదల, జిన్నారం, బొంతపల్లి, దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీ, సోలార్ పరిశ్రమ, సోలక్‌పల్లి, శివనగర్ సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు ఈ సమయంలో విద్యుత్ అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు మరమ్మత్తుల పనులకు సహకరించి, అవసరమైన ఏర్పాట్లు ముందుగానే చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బొంతపల్లి ఏఈ రవీందర్, జిన్నారం ఏఈ తుకారాం పాల్గొన్నారు.




# నాణ్యత ప్రమాణాలు పాటించాలి

- జర్నలిస్ట్ కాలనీ లో రూ. కోటి రూపాయలతో సీసీ రోడ్డు పనులు
- మున్సిపల్ చైర్మన్ కానుగు రాధికా భూపతిరాజు.

**మెదక్ జూలై,15(సిరి న్యూస్)**

సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా నాణ్యత ప్రమాణాలు తప్పకుండా పాటించాలని మెదక్ మున్సిపల్ చైర్మన్ కానుగు రాధికా భూపతి రాజ్ అన్నారు.పట్టణంలోని 12 వార్డు జర్నలిస్ట్ కాలనీలో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన టీయుఎఫ్ఐడిసి నిధులతో చేపడుతున్న అంతర్గత సీ.సీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం మున్సిపల్ డిఈ సత్యనారాయణతో కలిసి బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. పట్టణం లో వివిధ అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని,సీ.సీ రోడ్డు పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సుచించారు.జర్నలిస్టు కాలనీలో ఉన్న సమస్యలను స్థానిక ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. అసంపూర్తిగా మిగిలిపోయిన అంతర్గత రోడ్ల నిర్మాణం సైతం పూర్తిచేసేలా చొరవ తీసుకుంటామన్నారు. ప్రస్తుతం ఉన్న రూ. కోటి రూపాయలతో జర్నలిస్టు కాలనీ నుంచి 6 మీటర్ల వెడల్పుతో బస్తీ దవాఖాన వరకు 500 మీటర్ల పొడవుతో సీ.సీ నిర్మాణం పనులు జరుగుతున్నాయని,మిగిలిపోయిన పనులు బస్తీ దావఖానా నుంచి మెదక్ వెల్దుర్తి ప్రధాన రోడ్డు వరకు పూర్తి చేసేందుకు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామన్నారు. దీంతో జర్నలిస్టులతో పాటు డబుల్ బెడ్ రూమ్ కాలనీ ప్రజల రోడ్డు సమస్య పరిష్కారం కానుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కానుగు భూపతిరాజు , మున్సిపల్ ఇంజనీరింగ్ వర్క్ ఇన్స్పెక్టర్లు సలీమ్, దుర్గాపతి,సైట్ వర్క్ ఇన్స్పెక్టర్ ఉదయ్ మరియు జర్నలిస్టులు పాల్గొన్నారు.



# యాదాద్రి బోర్డు.. బెల్లంపల్లి గర్వం

- యాదాద్రి బోర్డులో ఎమ్మెల్యేకు స్థానం..
- వినోద్‌కు ఘన స్వాగతం..
- గొలేటి సంధ్య ఆధ్వర్యంలో సన్మానం..
- నియోజకవర్గంలో హర్షా తిరేకం..



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 15 (సిరి న్యూస్)**

యాదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పాలక మండలి సభ్యుడిగా బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి ఎన్నిక కావడం బెల్లంపల్లి నియోజకవర్గంతో పాటు మంచిర్యాల జిల్లాలో రాజకీయ, భక్త వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పాలక మండలి సభ్యుడిగా ఎన్నికైన అనంతరం తొలిసారిగా మంచిర్యాలకు విచ్చేసిన ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామికి అభిమానులు, నాయకులు, ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. పూలమాలలు, శాలువాలతో సన్మానిస్తూ ఘనంగా అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గొలేటి సంధ్య ఆధ్వర్యంలో ప్రత్యేక స్వాగత కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామిని ఘనంగా సత్కరించి, యాదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పాలక మండలి సభ్యుడిగా ఎన్నిక కావడం నియోజకవర్గ ప్రజలకు గర్వకారణమని పేర్కొన్నారు. ప్రజా సేవలో ఎప్పటికప్పుడు ముందుండే ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామికి ఈ బాధ్యత దక్కడం దేవస్థానం అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆలయ అభివృద్ధి, ఆధ్యాత్మిక సేవల విస్తరణతో పాటు భక్తుల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుంటారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామికి గొలేటి సంధ్యతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేసి, ఆయనకు అప్పగించిన నూతన బాధ్యతలను విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.

# మహిళా సంఘ సభ్యులకు పెరటి కోళ్ల పెంపకానికి నిధుల పంపిణీ



- ఎన్ఆర్ఎల్ఎం నిధులతో ఐదుగురు ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు 100 యూనిట్ల మంజూరు

**గుమ్మడిదల, జూలై 15( సిరి న్యూస్) :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెర్ప్ ఆధ్వర్యంలో ఎన్ఆర్ఎల్ఎం నిధుల ద్వారా ఎస్సీ, ఎస్టీ మహిళా సంఘ సభ్యుల ఆర్థిక సాధికారత కోసం చేపడుతున్న పెరటి కోళ్ల పెంపకం పథకంలో భాగంగా కానుకుంట గ్రామంలో నిధుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సంఘం సమావేశంలో మహిళా సంఘాలకు చెందిన ఐదుగురు లబ్దిదారులకు మొత్తం 100 యూనిట్ల పెరటి కోళ్ల పెంపకానికి సంబంధించిన నిధులను గ్రామ సర్పంచ్ పెంటా రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ పథకం ద్వారా మహిళలు స్వయం ఉపాధి సాధించి కుటుంబ ఆదాయాన్ని పెంచుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద వెంకటేష్, గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు యశోద, భవాని, కమ్యూనిటీ కోఆర్డినేటర్ (సీసీ) పి. వరలక్ష్మి , వీఓఏలు మహేశ్వరి, కల్పన, మహిళా సంఘ సభ్యులు, గ్రామ సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే సంఘం ప్రధాన లక్ష్యం

- ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ ప్రకటించి, సీపీఎస్‌ను రద్దు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి
- గుమ్మడిదలలో పీఆర్టీయూ సభ్యత్వ నమోదు ప్రారంభం



**గుమ్మడిదల, జూలై 15 (సిరి న్యూస్):**

ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారమే పీఆర్టీయూ సంఘం ప్రధాన లక్ష్యమని సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎ. మాణయ్య అన్నారు. పీఆర్టీయూ 2026 సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా గుమ్మడిదల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుమ్మడిదల, నల్లవెల్లి పాఠశాలల్లో మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై సభ్యత్వ నమోదును ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు, ఉద్యోగులకు 51 శాతం ఫిట్‌మెంట్‌తో కొత్త వేతన సవరణ కమిషన్ (పీఆర్సీ)ను తక్షణమే ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న కరువు భత్యాలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి చర్యలు అవసరం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, పరిరక్షణలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. త్వరలో అమలులోకి రానున్న డిజిటల్ ఆరోగ్య కార్డుల ద్వారా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉపాధ్యాయులకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం ఎన్నికల హామీల మేరకు సీపీఎస్‌ను రద్దు చేసి, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) అమలు చేయాలని డిమాండ్ చేశారు. సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు నిర్వహించే టెట్ పరీక్షను ఆన్‌లైన్‌కు బదులుగా ఆఫ్‌లైన్‌లో నిర్వహించాలని, అర్హత మార్కులను తగ్గించి సబ్జెక్టు వారీగా ప్రశ్నాపత్రాలు రూపొందించాలని సూచించారు. అలాగే స్పష్టమైన సర్వీస్ రూల్స్ రూపొందించి, మండల విద్యాశాఖ అధికారులు, జూనియర్ లెక్చరర్లు తదితర పదోన్నతులను త్వరితగతిన కల్పించాలని కోరారు.

### సభ్యత్వంతో సంఘాన్ని బలోపేతం చేయాలి

ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతగా పీఆర్టీయూ సభ్యత్వాన్ని స్వీకరించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. ప్రభు పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు నేడు అనుభవిస్తున్న అనేక హక్కులు, సౌకర్యాలు పీఆర్టీయూ సంఘం చేసిన నిరంతర పోరాటాల ఫలితమేనని అన్నారు. సీపీఎస్‌ను వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడంతో పాటు, జీవో నెం.25ను సవరించి ప్రాథమిక పాఠశాలల్లో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. సభ్యత్వం స్వీకరించిన ఉపాధ్యాయులకు, సంఘానికి అండగా నిలుస్తున్న గుమ్మడిదల మండల ఉపాధ్యాయులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మండల శాఖ అధ్యక్షుడు పి. విజయకుమార్, మండల ప్రధాన కార్యదర్శి ఎం. విశ్వనాథ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జి. ఉదయ్ కుమార్, నాయకులు జె. రాజు, ఎం. మురళి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న రజక సంఘం నాయకులు.

- మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు ఆధ్వర్యంలో చేరిక.

**రామాయంపేట, జూలై 15 (సిరి న్యూస్)**

రామాయంపేటలో కాంగ్రెస్‌లో భారీగా రజక సంఘం నాయకులు చేరారు.మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డుకు చెందిన రజక సంఘం నాయకులు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మున్సిపల్ చైర్పర్సన్ గజవాడ లావణ్య నాగరాజ్ గుప్తా ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు వెళ్లిన రజక సంఘం బేడ్-2కు చెందిన సుమారు 100 మంది నాయకులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై రజక సంఘం నాయకులు పార్టీలో చేరారని ఆయన పేర్కొన్నారు.ఈ చేరికతో రామాయంపేటలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు , కౌన్సిలర్స్ పుట్టి సందీప్, దేవుని రంజిత్, కోఆప్షన్ సభ్యులు దేమే యాదగిరి, డి సి సి ఉపాధ్యక్షులు చింతల యాదగిరి, డి సి సి కార్యదర్శి పోచమ్మల గణేష్,బ్లాక్



కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు దాకి స్వామి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సరఫ్ యాదగిరి, చింతల స్వామి, రజక సంఘ అధ్యక్షులు ఊర యాదగిరి, ఉపాధ్యక్షులు మ్యాతరీ బాలయ్య, కోశాధికారి కోనాపురం చిన్న మల్లేశం, సెక్రటరీ కోనాపురం స్వామి, జాయింట్ సెక్రటరీ ఊర ముకేశ్, యం స్వామి, యు బాలరాజు, మద్దూరి భూపాల్, కోనాపురం పెద్ద మల్లేశం,పి సత్తయ్య మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# రామాయంపేటలో బాలీవుడ్ కొరియోగ్రాఫర్ అన్విక అగర్వాల్ సందడి.





- 20 ఏళ్లుగా 50 కి పైగా జాతీయ అంతర్జాతీయ వేదికలపై నృత్య ప్రదర్శన చేసిన అన్విక
- మోడల్ స్కూల్, కేజీబీవీ విద్యార్థులకు కథక్ మెళకువలు.. శాస్త్రీయ నృత్యాలపై అవగాహన.

**రామాయంపేట, జూలై 15 (సిరి న్యూస్)**

భారతీయ శాస్త్రీయ నృత్యాల పట్ల విద్యార్థుల్లో ఆసక్తి పెంపొందించేందుకు ముంబైకి చెందిన ప్రముఖ కథక్ నృత్య కళాకారిణి, బాలీవుడ్ కొరియోగ్రాఫర్ అన్షిక అగర్వాల్ రామాయంపేట తెలంగాణ ఆదర్శ పాఠశాల, కేజీబీవీని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కథక్ నృత్యంలోని ప్రాథమిక మెళకువలను నేర్పించడంతో పాటు భరతనాట్యం, కథక్ వంటి భారతీయ శాస్త్రీయ నృత్యాల విశిష్టతను వివరించారు. విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని ఆమె సూచనలను శ్రద్ధగా అభ్యసించారు. అనంతరం అన్షిక అగర్వాల్ మాట్లాడుతూ, రామాయంపేట ప్రభుత్వ మోడల్ పాఠశాల విద్యార్థులు ప్రతిభావంతులని, కొత్త విషయాలను నేర్చుకోవడంలో విశేష ఆసక్తి కనబరుస్తున్నారని ప్రశంసించారు. చిన్న వయస్సులోనే శాస్త్రీయ నృత్యాలపై వారికి మంచి అవగాహన ఉండటం అభినందనీయమన్నారు.తాను మూడు సంవత్సరాల వయస్సు నుంచే కథక్ నృత్యాన్ని అభ్యసించడం ప్రారంభించానని, గత 20 ఏళ్లుగా ఈ రంగంలో కొనసాగుతున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 50కు పైగా జాతీయ, అంతర్జాతీయ వేదికలపై ప్రదర్శనలు ఇచ్చినట్లు చెప్పారు. ప్రస్తుతం ముంబైలో బాలీవుడ్ చిత్ర పరిశ్రమలో కొరియోగ్రాఫర్‌గా పనిచేస్తున్నానని, 'భూల్ భులయ్యా-3' చిత్రానికి కొరియోగ్రఫీ చేసినట్లు వెల్లడించారు. నటిగా కూడా కొనసాగుతున్నానని, త్వరలో తన ఆల్బమ్ పాటలు విడుదల కానున్నాయని తెలిపారు. భారతీయ శాస్త్రీయ నృత్యాలు, సంప్రదాయ కళలను భావితరాలకు చేరవేయడం తన ప్రధాన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి, అధ్యాపక బృందం అన్షిక అగర్వాల్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ, బ్రిడ్జి నిర్మాణాలపై బీజేపీకి అవగాహనే లేదు..

- గత 12 ఏళ్లలో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఎందుకు చేయలేదు
- బిజెపి చేస్తామంటే బిఆర్ఎస్ అడ్డుకున్నారు అనడానికి ఆధారాలున్నాయా..?
- మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ఉద్యమాలతోనే వై జంక్షన్ అండర్ పాస్ బ్రిడ్జి
- బీఆర్ఎస్ నాయకుడు హాస్నోద్దీన్

**రామాయంపేట, జూలై 15 (సిరి న్యూస్)**




జాతీయ రహదారి-44పై రోడ్డు విస్తరణ, అండర్‌పాస్, బ్రిడ్జి నిర్మాణాల విషయంలో బీజేపీ నాయకులు అవగాహన లేకుండా ఆరోపణలు చేస్తున్నారని రామాయంపేట బీఆర్ఎస్ నాయకుడు హాస్నోద్దీన్ విమర్శించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ, రామాయంపేటలోని ఎన్‌హెచ్-44పై వరుస రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి స్వయంగా ప్రమాద ప్రాంతాన్ని సందర్శించి ప్రజల అభిప్రాయాలను సేకరించారని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ను కలిసి అక్కడి పరిస్థితులను వివరించడంతో పాటు, స్పందన లేకపోవడంతో నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్‌ఏఐ) రీజినల్ అధికారులను కలిసి సమస్య తీవ్రతను వివరించారని చెప్పారు. కోమటిపల్లి నుంచి కేసీఆర్ నగర్ వరకు అండర్‌పాస్ లేదా బ్రిడ్జి నిర్మిస్తే ప్రజలకు సౌకర్యంగా ఉండటంతో పాటు ప్రమాదాలు తగ్గే అవకాశం ఉందని పద్మా దేవేందర్ రెడ్డి ఎన్‌హెచ్‌ఏఐ అధికారులకు వివరించగా, వారు సానుకూలంగా స్పందించారని హాస్నోద్దీన్ పేర్కొన్నారు. ఈ అంశంపై బీజేపీ నాయకులు నిర్వహించిన విలేకరుల సమావేశంలో పదేళ్ల బీఆర్ఎస్ పాలనలోనే బ్రిడ్జి నిర్మాణాన్ని అడ్డుకున్నారని చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. జాతీయ రహదారుల విస్తరణ, బ్రిడ్జిలు, అండర్‌పాస్‌ల నిర్మాణానికి సంబంధించిన అధికారాలు పూర్తిగా ఎన్‌హెచ్‌ఏఐ, కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ పరిధిలోనే ఉంటాయని స్పష్టం చేశారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రజల తరఫున ప్రతిపాదనలు చేయడం, మద్దతు ఇవ్వడం వరకు మాత్రమే పరిమితమని, నిర్మాణాలను ఆపే లేదా చేపట్టే అధికారాలు వారికి ఉండవని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం బ్రిడ్జి నిర్మాణాన్ని అడ్డుకుందని బీజేపీ నాయకులు చేస్తున్న ఆరోపణలకు ఆధారాలు ఉంటే ప్రజల ముందుంచాలని హాస్నోద్దీన్ సవాల్ విసిరారు. అలాగే, కేంద్రంలో పదేళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రామాయంపేటలో బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి ఎలాంటి ఉత్తర్వులు జారీ చేసిందో వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఆధారాలు లేకుండా రాజకీయ ప్రయోజనాల కోసం తప్పుడు ప్రచారం చేయడం సరికాదని, ప్రజలు అలాంటి ఆరోపణలను నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి చొరవతో రామాయంపేటలో బ్రిడ్జి నిర్మాణం త్వరలోనే ప్రారంభమవుతుందని, ఆ పనులను ప్రజలు స్వాగతిస్తున్నారని హాస్నోద్దీన్ తెలిపారు.

# భారీ చోరీ కేసును ఛేదించిన సిద్ధిపేట పోలీసులు

- నిందితుడి అరెస్ట్, 80 తులాల బంగారం, 5.5 కిలోల వెండి స్వాధీనం

**దుబ్బాక ప్రతినిధి, జూలై 15, (సిరి న్యూస్):** దుబ్బాక పోలీసు స్టేషన్ పరిధిలో ఇటీవల జరిగిన భారీ చోరీ కేసును సిద్దిపేట పోలీసులు విజయవంతంగా ఛేదించారు. ఈ కేసులో నిందితుడిని అదుపులోకి తీసుకుని, అతడి వద్ద నుంచి సుమారు 80 తులాల బంగారు ఆభరణాలు, 5.5 కిలోల వెండి వస్తువులు, రూ.1,300 నగదు, బంగారు పూత ఆభరణాలను బుధవారం స్వాధీనం చేసుకున్నారు. సిద్దిపేటకు చెందిన మొరంశెట్టి శివకుమార్ తన బావ చింత రాజ్‌కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి ఉత్తర భారతదేశంలోని పుణ్యక్షేత్రాల దర్శనానికి వెళ్లిన సమయంలో జూన్ 28 అర్ధరాత్రి వారి ఇంట్లో చోరీ జరిగినట్లు జూన్ 29న దుబ్బాక పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దాంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసు కమిషనర్ సాధన రశ్మీ పెరుమాళ్ పర్యవేక్షణలో ఆరు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా గాలింపు చేపట్టారు. ఘటనాస్థలిలో లభించిన దృశ్యాల ఆధారంగా నిందితుడిని గుర్తించిన పోలీసులు, ముస్తాబాద్, కామారెడ్డి, నిజామాబాద్, సికింద్రాబాద్, తిరుపతి, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో నిరంతరం గాలించి చివరకు దుబ్బాక పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు తొగుట మండలం లింగంపేట గ్రామానికి చెందిన చిక్కుడు కృష్ణ అలియాస్ వెంగలి బిక్షపతి (37) అని తేలింది. బాధితుల కుటుంబం ఇంట్లో లేని విషయాన్ని గమనించిన అతడు ఇంటి కిటికీ ఊచలను ఇనుప రాడ్లతో వంచి లోపలికి ప్రవేశించి, అక్కడే ఉన్న తాళాలతో పడకగది, లాకర్ తెరిచి బంగారం, వెండి ఆభరణాలు, నగదును అపహరించినట్లు ఒప్పుకున్నాడు. స్వాధీనం చేసిన ఆస్తి.. 80 తులాల బంగారు ఆభరణాలు, 5.5 కిలోల వెండి వస్తువులు, రూ.1,300 నగదు, బంగారు పూత ఆభరణాలు. నిందితుడిపై ఇప్పటికే సిద్దిపేట, మెదక్, మేడ్చల్, సంగారెడ్డి, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్ జిల్లాల్లో కలిపి 63 చోరీ కేసులు నమోదైనట్లు పోలీసులు వెల్లడించారు. గతంలో కామారెడ్డి జిల్లా బాన్సువాడ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన చోరీ కేసులో అరెస్టై నిజామాబాద్ జైలులో శిక్ష అనుభవించినట్లు తెలిపారు. ఆ సమయంలో జైలులో పనిచేసిన ఒక వార్డర్ పాత్రపై కూడా దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొన్నారు. ఈ కేసు ఛేదనలో భాగంగా నిందితుడి కదలికలను గుర్తించేందుకు దుబ్బాక నుంచి నిజామాబాద్, సికింద్రాబాద్, తిరుపతి తదితర ప్రాంతాల్లో 400కు పైగా దృశ్యగ్రాహక యంత్రాల దృశ్యాలను పోలీసులు పరిశీలించారు. అనంతరం నిందితుడిని న్యాయస్థానం ముందు హాజరుపరిచారు. ఈ కేసును ఛేదించడంలో విశేష కృషి చేసిన అదనపు పోలీసు అధికారులు, వలయ పరిశీలకులు, ఉప పరిశీలకులు, ప్రత్యేక దర్యాప్తు బృందం, నేర పరిశోధన విభాగం సిబ్బందిని పోలీసు కమిషనర్ రశ్మీ పెరుమాళ్ అభినందించారు. ప్రజలకు సూచనలు.. ఇళ్ల వద్ద, కాలనీల్లో, వ్యాపార సంస్థల వద్ద తప్పనిసరిగా దృశ్యగ్రాహక యంత్రాలు ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే వెంటనే సమీప పోలీసు స్టేషన్ కు లేదా వంద అత్యవసర సేవకు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.అలాగే, ఇంటి కిటికీలు, ప్రధాన ద్వారాలకు బలమైన ఇనుప రక్షణ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

## తెలంగాణ రక్షణ సేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ల నియామకం.

### మెదక్,నియోజకవర్గ ఇంచార్జ్ గా బట్టి అజయ్, నర్సాపూర్ ఇంచార్జి గా చెల్లంగారి (దండు) అపర్ణ.





**మెదక్ జూలై, 15(సిరి న్యూస్)**

తెలంగాణ రక్షణ సేన పార్టీని రాష్ట్ర వ్యాప్తంగా బలోపేతం చేస్తూ.. అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల ఇంచార్జ్ లను ప్రకటిస్తూ ..బుధవారం పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవితమ్మ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ గా బట్టి అజయ్.. నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జిగా చెల్లంగారి (దండు) అపర్ణ లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి పార్టీ బాధ్యతలు అప్పగించిన పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవితమ్మ కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ.. పార్టీని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



**దమ్మపేట, జూలై 15, (సిరి న్యూస్):** దమ్మపేట మండలంలో పలు గ్రామాలలో పర్యటించిన అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ గండుగులపల్లి గ్రామానికి చెందిన గోరం సురయ్య అనారోగ్యం కారణంగా మృతి చెందగా వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం చిన్నగొల్లగూడెం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న బడుగు ముత్యాలరావు మరియు చుక్కాల రామలక్ష్మి వారి నివాసాలలో కలిసి పరామర్శించి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. అదేవిధంగా ఇటీవల బైక్ యాక్సిడెంట్‌కు గురైన వంక లక్ష్మణరావు, రమణ దంపతులను వారి నివాసానికి వెళ్ళి పరామర్శించి చికిత్స నిమిత్తం భరోసా కల్పించారు. అనంతరం నల్లకుంట గ్రామంలో వాడే కృప మరియు వంకా అలేఖ్య లకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. అదే గ్రామంలోని ఎం.పి.పి.ఎస్ స్కూల్ ని ఆకస్మికంగా సందర్శించి అక్కడ జరుగుతున్న పాఠశాల అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కక్కిరాల రమేష్, దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, గుర్రం మల్లేష్, ఇంటిక శాంతి కుమార్, చిన్నశెట్టి గోపి, దైవ ప్రసాద్, వేముల శ్రీను, అన్నవరపు నాగేంద్రరావు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## హాలో కార్మిక.. చలో బాచుపల్లి..

- బాచుపల్లి బొల్లారం చౌరస్తాలో నిర్వహిస్తున్న బహిరంగ సభను విజయవంతం చేయాలి:

**కుత్బుల్లాపూర్ ప్రతినిధి, జులై 15, (సిరి న్యూస్) :**

కనీస వేతనాల జీవో అమలు, కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం సీఐటీయూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీ సాయంత్రం 4:00 గంటలకు ఐడీఏ బాచుపల్లి బొల్లారం చౌరస్తాలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం బాచుపల్లిలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ బాచుపల్లి మండల కన్వీనర్ రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కనీస వేతనాల జీవోను అన్ని పరిశ్రమల్లో తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు చట్టబద్ధమైన కనీస వేతనాలు, ఈఎస్ఐ, పీఎఫ్ తదితర హక్కులు కల్పించాలని, యాజమాన్యాల వేధింపులను అరికట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ భారీ బహిరంగ సభకు పరిశ్రమల కార్మికులు, కర్షకులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కమిటీ సభ్యులు పి. స్వామి, నరసింహ, ఎల్లమ్మ, లక్ష్మి, శీను, అంజి, మౌనిక, అలివేలు తదితర కార్మికులు పాల్గొన్నారు.


### గాజులరామారం డివిజన్ లో సర్ ఓటరు మ్యాపింగ్ కార్యక్రమాన్ని పరిశీలించిన డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్

**కుత్బుల్లాపూర్ ప్రతినిధి, జులై 15, (సిరి న్యూస్) :**

గాజులరామారం డివిజన్ పరిధిలోని చంద్రగిరి నగర్‌లో బుధవారం నిర్వహించిన సర్ ఓటరు మ్యాపింగ్ కార్యక్రమాన్ని డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గాజులరామారం సర్కిల్ చంద్రగిరి నగర్‌లో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు రషీద్ బేగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటరు అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ, సర్ కార్యక్రమం ఉద్దేశ్యం, ఓటరు వివరాల మ్యాపింగ్ ప్రాముఖ్యత గురించి వివరించారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు తన వివరాలను సక్రమంగా నమోదు చేసుకుని, ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందించాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఓటరు తన పేరు ఓటరు జాబితాలో సరిగా నమోదై ఉందో లేదో తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించడంలో సర్ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ లెవల్ అధికారులు (బిఎల్ఓ లు), కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు రషీద్ బేగ్, లాల్ మహమ్మద్, రాజేందర్ పటేల్, ఖదీర్, నవాబ్, సుఖ్ దేవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు సంతోష్, సతీష్ తదితరులు, అలాగే స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# యోగా లేదా జిమ్.. ఏది బెస్ట్ ఆప్షన్?



శరీరాన్ని ఫిట్‌గా, ఆరోగ్యంగా ఉంచుకోవాలనుకుంటే యోగా లేదా వ్యాయామం చేయాల్సిందే.. ప్రస్తుతం ఎక్కువ మంది ఊబకాయం సమస్యతో సతమతమవుతున్నారు. అలాంటి పరిస్థితుల్లో జిమ్‌లో చెమటలు కక్కుతున్నారు. కొంతమంది వ్యాయామ శిక్షణపై దృష్టి పెడతారు. శారీరక దృఢత్వం, ఆరోగ్యం కోసం వ్యాయామం అనే శారీరక ప్రక్రియను చేస్తారు. ఇలా చేయడం వలన శారీరకంగానే కాదు మనసికమగా కూడా అనేక ప్రయోజనాలను పొందుతారు.మరోవైపు ఒత్తిడి, డిప్రెషన్ వంటి సమస్యలను దూరం చేసుకోవాలనుకునే వారు యోగా, ప్రాణాయామం చేస్తుంటారు. యోగాతో మీరు ఏకాగ్రత నేర్చుకుంటారు. యోగా .. జిమ్ వర్కౌట్‌లలో ఏది బెటర్ అనే ప్రశ్న కొంతమందికి ఎప్పుడూ మనసులో ఉంటుంది. ఈ విషయంపై కల్ట్ ట్రాన్స్‌ఫార్మ్ యోగా ఎక్స్‌పర్ట్ దివ్య రోల్లా అనేక విషయాలను చెప్పారు. ఆరోగ్యంగా ఉండాలంటే శరీరాన్ని చురుగ్గా ఉంచుకోవడం చాలా అవసరమని చెబుతున్నారు. దీంతో ఊబకాయం, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు రాకుండా ఉంటాయి. అంతేకాదు మన శరీరంలోని కండరాలు కూడా ఫ్లెక్సిబుల్‌గా ఉంటాయి. యోగా, జిమ్ వ్యాయామాల మధ్య వ్యత్యాసం ఉంది. ఈ రెండింటి మధ్య తేడా గురించి ముందుగా చెప్పుకుందాం.

**యోగా అంటే ఏమిటి?**

యోగా అనేది భౌతిక భంగిమలు, ధ్యానం, లోతైన శ్వాసలతో కూడిన ఒక పురాతన అభ్యాసం. యోగా అనేది శరీరం, మనస్సు, ఆత్మ ఐక్యంగా ఉండే ఆధ్యాత్మిక ప్రక్రియ. ఈ పదం హిందూమతం, జైనమతం, బౌద్ధమతంలో ధ్యాన ప్రక్రియకు సంబంధించినది. యోగా అనేది సంస్కృత పదం యుజ్ నుండి వచ్చింది. అంటే సేకరించడం లేదా బంధించడం. యోగా ఒక ఆధ్యాత్మిక క్రమశిక్షణ. యోగాలో సూర్య నమస్కారంతో సహా అనేక ఆసనాలు, ప్రాణాయామం ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలు గణనీయంగా యోగా పట్ల ఆసక్తిని చూపిస్తున్నారు.

**జిమ్ వ్యాయామం**

జిమ్ గురించి అందరికీ తెలుసు. వ్యాయామశాలలో వివిధ యంత్రాలతో పాటు గాడ్జెట్లను ఉపయోగించి వ్యాయామం చేస్తారు. ఫిట్ , టోన్డ్ బాడీని పొందడానికి చాలా మంది జిమ్‌కి వెళ్తుంటారు. ప్రజలు జిమ్‌కి వెళ్లి కార్డియో, కాళ్లు , వెయిట్ లిఫ్టింగ్ వంటి వివిధ వ్యాయామాలు చేస్తారు.

**రెండింటిలో ఏది మంచిది?**

రెండు ఆరోగ్యానికి మేలు చేసేవే అని యోగా ఎక్స్‌పర్ట్ దివ్య రోలా చెబుతున్నారు. యోగాలో శ్వాస నియంత్రణ అంటే ప్రాణయ, ఆసనం .. యోగా నిద్ర వంటి అంశాలు ఉంటాయి. ఇది శరీరం, మనస్సు రెండింటినీ రిలాక్స్ చేస్తుంది. అదే సమయంలో జిమ్ వ్యాయామంలో శక్తి శిక్షణ ఉంటుంది. ఇది జీవక్రియ. కండరాలకు మంచిది. నిపుణుల అభిప్రాయం ప్రకారం మీ శరీర తత్వాన్ని తెలుసుకోండి. మరింత సౌకర్యవంతంగా ఉన్న వాటిని ఆచరించండి.





# వెజిటేరియన్స్ ఎక్కువగా ఉన్న దేశాలెంటో తెలుసా

కొంతమంది చిన్నప్పటి నుంచీ మాంసాహారులు అయినప్పటికీ.. కారణాలు ఏమైనా కాలక్రమంలో శాకాహారులుగా మారిపోతున్నారు. ఇంకొంత మంది పుట్టినప్పటి నుంచీ శాకాహారులుగా ఉన్నా తదనంతర కాలంలో మాంసాహారులవుతున్నారని అంటుంటారు. ఏది ఏమైనప్పటికీ.. ఎవరు ఎలా మారినప్పటికీ.. శాకాహారం తినడమా, మాంసాహారం తినడమా అనేది పూర్తిగా వ్యక్తిగత ఎంపికనే చెప్పాలి. అయితే ఇటీవల కాలంలో ప్రపంచవ్యాప్తంగా చలా మంది ఇప్పుడు శాకాహారాన్ని అవలంభిస్తున్నారని అంటుంటారు. లైఫ్ స్టైల్ ఛేంజ్ లో భాగంగా ఆహారపు అలవాట్లనూ మారుస్తున్నారు. కొంతమంది హెల్త్ కాన్సియష్ కాస్త ఎక్కువగా ఉండి కూడా ఇలాంటి నిర్ణయాలు చేస్తున్నారని చెబుతుంటారు. ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా శాకాహారుల సంఖ్య పెరుగుతుందని అంటుంటారు.

**శాకాహారులు ఎక్కువగా ఉన్న టాప్ - 5 దేశాలు...**

**భారతదేశం:**

అత్యధిక సంఖ్యలో శాకాహారం తినేవారు ఎక్కువగా ఉన్న దేశాల్లో అగ్రస్థానంలో ఉంది భారత్. ఇక్కడ ఉన్న జనాభాలో సుమారు 30శాతం మందికి పైగా ప్రజలు శాకాహారమే తింటారని చెబుతున్నారు. ఈ శాతంలో ప్రధాన వాటా హర్యానా, రాజస్థాన్ లలో నివసిస్తున్న ప్రజలని అంటుంటారు!

**ఇజ్రాయెల్:**

ఇజ్రాయెల్ జనాభాలో సుమారు 13 శాతం మంది ప్రజలు శాకాహారులే. మనిషి తన ఆకలిని తీర్చుకోవడానికి జంతువులను చంపడాన్ని సమర్థించలేమని ఇక్కడ నివసించే కొంతమంది ప్రజానీకం బలంగా నమ్ముతారంట.

**తైవాన్:**

శాఖాహర ఆహారాన్ని భుజించే జనాభా ఎక్కువగా ఉన్న దేశాల్లో తైవాన్ మూడో స్థానంలో ఉంది. ఇక్కడున్న మొత్తం జనాభాలో 12 శాతం మంది ఇక్కడ శాకాహారాన్నే అనుసరిస్తున్నారు. ఇక్కడ వెజ్ రెస్టారెంట్స్ చాలానే ఉన్నాయి.

**ఇటలీ:**

ఇటలీ జనాభాలో సుమారు 10 శాతం మంది ప్రజలు వెజిటేరియన్స్. వాస్తవానికి ఇటలీ నాన్ వెజ్ వంటకాలకు ఎక్కువ ప్రసిద్ధి చెందినప్పటికీ.. ఇక్కడ శాకాహారుల సంఖ్య కూడా వేగంగా పెరుగుతోందని తాజా నివేదికలు చెబుతున్నాయి.

**ఆస్ట్రియా:**

ప్రపంచ వ్యాప్తంగా శాకాహార ఆహారాన్ని అనుసరించే వ్యక్తుల విషయంలో ఆస్ట్రియా ఐదో స్థానంలో ఉంది. ఇక్కడ సుమారు 9 శాతం మంది.



# పరగడుపున పనీర్ తింటే.. బోలెడు లాభాలు

చీజ్ అని కూడా పిలువబడే పనీర్, వివిధ రకాల వంటకాలలో ఉపయోగించగల బహుముఖ ప్రయోజనాలు, రుచికరమైన పదార్థం. కానీ., ఉదయాన్నే పనీర్ తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని మీకు తెలుసా..? మీ అల్పాహార దినచర్యలో పనీర్ చేర్చడం మీ మొత్తం శ్రేయస్సుకు ప్రయోజనకరంగా ఉండటానికి వివిధ కారణాలను ఒకసారి చూద్దాం.

**ప్రోటీన్ పుష్కలంగా:**

పనీర్ అధిక నాణ్యత ప్రోటీన్ యొక్క గొప్ప మూలం. ఇది మీ రోజును ప్రారంభించడానికి అనువైన ఆహారంగా మారుతుంది. కణజాలాలను నిర్మించడానికి, మరమ్మతు చేయడానికి, అలాగే ఆరోగ్యకరమైన ఎముకలు, కండరాలు, చర్మాన్ని నిర్వహించడానికి ప్రోటీన్ అవసరం.

**జీవక్రియను పెంచుతుంది:**

ఉదయాన్నే పనీర్ తినడం ద్వారా, మీరు మీ జీవక్రియను పెంచుకోవచ్చు. వేగవంతమైన జీవక్రియ బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఇంకా రోజంతా మీకు మరింత శక్తిని అందిస్తుంది.

**మీకు కడుపు నిండుగా అనిపించేలా చేస్తుంది:**

పనీర్ అనేది మిమ్మల్ని ఎక్కువ కాలం సంతృప్తిగా, కడుపు నిండుగా ఉండేలా చేయడానికి సహాయపడే ఒక నింపే ఆహారం. ఇది రోజు చివరిలో అనారోగ్యకరమైన ఆహారాలను నివారించవచ్చు.

**అవసరమైన పోషకాలను అందిస్తుంది:**

పనీర్ కాల్షియం, భాస్వరం, విటమిన్ ఎ, బి 12 వంటి విటమిన్లకు మంచి మూలం. బలమైన ఎముకలు, దంతాలు, మొత్తం రోగనిరోధక శక్తిని నిర్వహించడానికి ఈ పోషకాలు ముఖ్యమైనవి.

**రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది:**

ఉదయం పనీర్ తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది డయాబెటిస్ లేదా ఇన్సులిన్ నిరోధకత ఉన్నవారికి ముఖ్యమైనది. పనీర్ లోని ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు రక్తప్రవాహంలోకి చక్కెర శోషణను నెమ్మదిస్తాయి.







The imprint line should be printed legibly as Printed by Published by BADHE JAYASHREE on behalf of BADHE JAYASHREE, printed at and published at PLOT NO. 104, KAPIL KAUSALYA APARTMENT, SHILPA CERENY COUNTY VENCHER, POTHIREDDYPALLY, editor BADHE JAYASHREE.

www.siridaily.com
RNI TG TEL/ 26/A0381
# సిరి
People's Voice వార్తపత్రిక
గురువారం
జూలై-16-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 186
MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 4


## కేజీబీవీలపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### భోజనం నాణ్యత పరిశీలన.. నిర్లక్ష్యంపై వహిస్తే చర్యలు తప్పవన్న కలెక్టర్ హైమావతి

హుస్నాబాద్, జూలై 15 (సిరి న్యూస్): జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో విద్యార్థులకు మెరుగైన వసతి, నాణ్యమైన భోజనం, భద్రత కల్పించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని జిల్లా కలెక్టర్ కె. హైమావతి స్పష్టం చేశారు. అన్ని కేజీబీవీల్లో సీసీ కెమెరాలు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

3





# అవినీతిపై రాధిక ఉక్కుపాదం!

4

### ఇంధన బిల్లులు 'జీరో' చేయడంతో సొంత పార్టీ కౌన్సిలర్లకే చిర్రుబుర్రు

- మహిళ కదా అని తక్కువంచనా వేసిన కొందరు
- అవినీతికి అస్సలు ఆస్కారం లేకుండా ప్రత్యేక నిఘా
- పట్టణ సమస్యల పరిష్కారంలో రేయింబవళ్లు శ్రమిస్తున్న వైనం
- మైనంపల్లి హనుమంతరావు, ఎమ్మెల్యే రోహిత్ అండదండలతో ముందుకు
- ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా అవినీతి రహిత పాలన వైపే చైర్మన్ అడుగులు

### అవినీతిపరులకు వణుకు పుట్టిస్తున్న చైర్మన్ రాధికా భూపతిరాజు

మెదక్ మున్సిపాలిటీలో ప్రస్తుతం అసలేం జరుగుతోంది? కొన్నాళ్లుగా అక్కడ సాగుతున్న అంతర్గత పరిణామాలు, పాలనాపరమైన సంస్కరణలు ఇప్పుడు పట్టణ వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారాయి. మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధికా భూపతిరాజు పగ్గాలు చేపట్టిన నాటి నుండి పట్టణాభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తూ, తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. మొదట్లో ఆమెను మహిళ కదా అని చాలా సులువుగా కొట్టిపారేసిన కొందరు నాయకులకు, అధికారులకు ఇప్పుడు ఆమె ఊహించని రీతిలో కొరకరాని కొయ్యలా మారిందని మున్సిపల్ వర్గాల్లో గట్టిగా గుసగుసలు వినిపిస్తున్నాయి. పట్టణ సమస్యలపై పూర్తి పట్టు సాధించిన ఆమె, అవినీతి రహిత పాలనే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. సమస్య ఎక్కడుంటే అక్కడ.. మెదక్ పట్టణంలో ఎక్కడ ఏ సమస్య వచ్చినా.. అది డ్రైనేజీ కావచ్చు, తాగునీరు కావచ్చు లేదా రోడ్ల సమస్య కావచ్చు.. ప్రజలకు అందుబాటులో ఉంటూ, నేరుగా వారి ఫిర్యాదులను స్వీకరిస్తూ తక్షణ పరిష్కార దిశగా అధికారులను పరుగులు పెట్టిస్తున్నారు. ఈ చొరవతోనే ఆమె మెదక్ పట్టణ ప్రజల మనస్సుల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు.

(ప్రత్యేక ప్రతినిధి-సిరి న్యూస్)



కాళ్ల పారాణి ఆరకముందే

## అనంత లోకాలకు!

ఝరాసంగంలో విషాధఛాయలు

2

## హమ్మయ్య.. దొంగ దొరికాడు!

తాళం వేసిన ఇంట్లో 7 లక్షల నగదు, 15 తులాల వెండి పట్టీల చోరీ

గంటల వ్యవధిలోనే రూ.7 లక్షలు రికవరీ చేసిన తూప్రాన్ పోలీసులు

3






2

## ఎస్ఐఆర్ విజయవంతానికి రాజకీయ నాయకులు సహకరించాలి

### సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి, జూలై 15 (సిరి న్యూస్): జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్)ను విజయవంతంగా నిర్వహించి, తప్పులులేని ఓటరు జాబితా రూపొందించేందుకు గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కోరారు.





# ఎస్ఐఆర్ విజయవంతానికి సహకరించాలి

## సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి, జూలై 15 (సిరి న్యూస్): జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్)ను విజయవంతంగా నిర్వహించి, తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించేందుకు గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కోరారు.బుధ వారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు సంగీత, పాండుతో కలిసి గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతిని వివరించి, రాజకీయ పార్టీల ప్రతినిధుల అభిప్రాయాలు, సూచనలు తెలుసుకున్నారు.సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీల ప్రతినిధులు జిల్లాలో ఎస్ఐఆర్ కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత అవగాహన ఏర్పడిందని, అధికారులు నిబద్ధతతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు పలు సూచనలు, సలహాలు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ వంద శాతం పూర్తయ్యిందన్నారు. ఇప్పటివరకు సగటున 55 శాతం ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజేషన్ పూర్తైందని తెలిపారు. నియోజకవర్గాల వారీగా నారాయణఖేడ్‌లో 73 శాతం, ఆందోల్‌లో 65 శాతం, జహీరాబాద్‌లో 61 శాతం, సంగారెడ్డిలో 54 శాతం, పటాన్‌చెరులో 35 శాతం డిజిటైజేషన్ పూర్తయిందన్నారు. నిర్ణీత సమయంలో గా జిల్లాలో డిజిటైజేషన్ ప్రక్రియను పూర్తిచేసే లక్ష్యంతో అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని, ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టడంతో పాటు నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని ఆయన తెలిపారు.ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లాలో హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. బూత్ లెవల్ ఏజెంట్లను చైతన్యపరిచి బి ఎల్ వో లకు సహకరించేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సంగీత, పాండు, ఆర్డీఓ రాజేందర్, ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కాళ్ల పారాణి ఆరకముందే అనంత లోకాలకు!

## ఝరాసంగంలో ఘటన



జహీరాబాద్, జూలై 15 : కాళ్ల పారాణి ఆరకముందే నవ వధువు అనంత లోకాలకు వెళ్లి పోయిన సంఘటన చోటు చేసుకుంది. ఈ విషాద ఘటన సంగారెడ్డి జిల్లా ఝరాసంగంలో జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఝరాసంగం శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయ కార్య నిర్వాహ అధికారి విభూతి శివ రుద్రప్ప కుమార్తె భవితకు ఈనెల 5న వివాహం జరిగింది. మంగళ వారం కొద్దిపాటి అనారోగ్యానికి గురికావడంతో భవితను జహీరాబాద్ లోని ఆసుపత్రికి తీసుకెళ్లారు. వైద్యుల చికిత్స అనంతరం వారు తిరిగి స్వగ్రామమైన ఝరాసంగం చేరుకున్నారు. మళ్లీ గురువారం నాడు ఉదయం అనారోగ్యానికి గురికావడంతో ఆమెను హుటాహుటిన జహీరాబాద్ లో ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి వైద్యులు పరీక్షలు నిర్వహించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తీసుకెళ్లాలని సూచించారు. దీంతో కుటుంబ సభ్యులు ఆమెను హైదరాబాద్ కూకట్ పల్లిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స కోసం తీసుకెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ భవిత మృతి చెందారు. విషయం తెలుసుకున్న బంధువులు స్నేహితులు దిగ్భ్రాంతికి గురయ్యారు. భవితకు తెల్ల రక్త కణాలు క్షీణించడంతో అనారోగ్యానికి గురైనట్లు కుటుంబ సభ్యుల ద్వారా తెలిసింది. భవిత అంత్యక్రియలు గురువారం ఝరాసంగంలో నిర్వహించనున్నారు. భవిత మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# గొడవ పెట్టుకున్నాడని కారుతో ఢీ: వ్యక్తి మృతి



సంగారెడ్డి, జూలై 15 (సిరి న్యూస్): గొడవ ఎందుకు చేస్తున్నావని ప్రశ్నించిన వ్యక్తిని కారుతో ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడి మృతి చెందిన సంఘటన సంగారెడ్డి జిల్లా కంది గ్రామంలో జరిగింది. సంగారెడ్డి రూరల్ ఎస్.ఐ మధుసూదన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం...కంది గ్రామంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన కాశీపురం ఆంజనేయులు మంగళవారం అర్ధరాత్రి కారులో వెళ్తుండగా బూడిద రమేశ్ కుమారుడు చక్రి రోడ్డుపై నిలబడ్డాడు. అయితే రోడ్డుపై నిలబడితే కారు ఎలా వెళ్తుందని ఇరువురి మధ్య వాగ్వివాదం జరిగింది. ఈ క్రమంలో అక్కడికి వచ్చిన బూడిద రమేశ్ తన కుమారుడితో ఎందుకు గొడవ పడుతున్నావని నిలదీయగా ఆంజనేయులు అక్కడి నుండి వెళ్ళిపోయాడు. అయితే కొద్దిసేపటికే తిరిగి వచ్చిన అతను రమేశ్‌ను కారుతో బలంగా ఢీకొట్టినట్లు తెలిపారు. తీవ్రంగా గాయపడ్డ రమేశ్‌ను స్థానిక బాలాజీ ఆసుపత్రికి అక్కడి నుండి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఆంజనేయులును అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.నిందితుడిపై గతంలో కూడా పలు కేసులు నమోదైనట్లు ఎస్.ఐ తెలిపారు. కాగా కంది గ్రామంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# ఘనంగా తారా కళాశాల 49వ వార్షికోత్సవం!

సంగారెడ్డి, జూలై 15 (సిరి న్యూస్): తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో కళాశాల యొక్క 49వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ప్రవీణ తెలిపారు. తారా ప్రభుత్వ కళాశాల జూలై 15, 1977లో కళాశాల దాత తారా స్వరూప్ ఆనాడు రెండు లక్షల కార్పస్ ఫండ్‌ను కట్టి, 23 ఎకరాల భూమిని ఇవ్వడం జరిగిందని, నాడు ఏర్పడిన ఆ కళాశాల నేడు మహా వృక్షమై అనేక మంది విద్యార్థినీ, విద్యార్థులకు విద్యను అందించడంలో సరస్వతి మంది రం గా వెలుగుందుతుందని పేర్కొన్నారు. అప్పట్లో బీఏ, బీకాం అనే రెండు గ్రూపులు 232 విద్యార్థులతో ప్రారంభమైన కళాశాల నేడు 46 కోర్సులు, 10 పోస్ట్ గ్రాడ్యుయేషన్ ప్రోగ్రాంతో ఒక మినీ యూనివర్సిటీగా వెలుగొందుతుందని పేర్కొన్నారు. తెలంగాణలో ఏ ప్లస్ గ్రేడ్ పొందిన కళాశాలలో తారా కళాశాల ఒకటని, తెలంగాణలోని 10 ప్రభుత్వ కళాశాలలో మా కళాశాల ఒకటని పేర్కొన్నారు. తారా ప్రభుత్వ కళాశాలకు రాష్ట్రస్థాయిలోనే కాకుండా, జాతీయస్థాయిలో మంచి గుర్తింపు ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా లయన్స్ క్లబ్ ఆదర్శ అధ్యక్షుడు లయన్ విజయేందర్ రెడ్డి, రీజినల్ చైర్మన్ లయన్ వెంకన్న, రీజినల్ కార్యదర్శి లయన్ వెంకటేశం, సంగారెడ్డి జిల్లా లైన్స్ క్లబ్ ఆదర్శ కార్యదర్శి లయన్ రామప్ప, సభ్యులు లయన్ ప్రకాష్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ నిర్మల, కళాశాల వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కేజీబీవీలపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- **భోజనం నాణ్యత పరిశీలన..**
- **నిర్లక్ష్యంపై వహిస్తే చర్యలు తప్పవన్న కలెక్టర్ హైమావతి**

హుస్నాబాద్, జూలై 15 (సిరి న్యూస్): జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో విద్యార్థులకు మెరుగైన వసతి, నాణ్యమైన భోజనం, భద్రత కల్పించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని జిల్లా కలెక్టర్ కె. హైమావతి స్పష్టం చేశారు. అన్ని కేజీబీవీల్లో సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం హుస్నాబాద్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్, వంటగది, స్టోర్‌రూమ్, స్టాక్ రిజిస్టర్లు, విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. రిజిస్టర్లలో నమోదైన వివరాలకు అనుగుణంగా సరుకులు వినియోగిస్తున్నారా అనే విషయాన్ని తనిఖీ చేసి అధికారులను ఆరా తీశారు. విద్యార్థుల హాజరుకు అనుగుణంగానే సరుకులు వినియోగించాలని, ప్రభుత్వం నిర్దేశించిన కామన్ డైట్ మెనూను తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. ప్రతి వంటకం పరిశుభ్రంగా, నాణ్యతతో తయారు చేసి విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. తనిఖీ సందర్భంగా సీసీ కెమెరాలు సరిగా పనిచేయకపోవడాన్ని గుర్తించిన కలెక్టర్, విద్యాలయ ప్రాంగణమంతా నిరంతర నిఘా ఉండేలా వెంటనే వాటిని మరమ్మతు చేసి పనిచేసే స్థితిలో ఉంచాలని ఆదేశించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కోతుల బెడద ఉందని విద్యార్థులు చెప్పడంతో సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. స్టోర్‌రూమ్‌లో సరుకుల కొలత విద్యార్థుల సమక్షంలోనే నిర్వహించాలని, విద్య, భోజనం, వసతి, భద్రత విషయంలో ఎలాంటి లోటు ఉండకూడదని స్పష్టం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.



# హమ్మయ్య... దొంగ దొరికాడు!

- **తాళం వేసిన ఇంట్లో 7 లక్షల నగదు, 15 తులాల వెండి పట్టీల చోరీ**
- **గంటల వ్యవధిలోనే రూ. 7 లక్షలు రికవరీ చేసిన తూప్రాన్ పోలీసులు**

తూప్రాన్, జూలై 15 (సిరి న్యూస్): తాళం వేసిన ఇంట్లో నుండి రూ.7 లక్షల నగదు, 15 తులాల వెండి పట్టీలను చోరీ చేసిన దొంగను గంటల వ్యవధిలోనే తూప్రాన్ పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. తూప్రాన్ మండల పరిధిలోని గుండ్రెడ్డిపల్లి గ్రామంలో గంజి పాండు బంధువుల పెండ్లి కొరకై వేరే వారి వద్ద నుండి అప్పుగా తెచ్చిన ఏడు లక్షల రూపాయలు తన సొంత ఇంట్లో భద్రపరిచారు. పాండు భార్య గంజి శ్రావణి తన పుట్టింటికి సోమవారం వెళ్లగా మంగళవారం ఇంటిలో అతని తల్లి గంజి దుర్గమ్మ ఉన్నందున గంజి పాండు వ్యాపార పని నిమిత్తం తూప్రాన్ వెళ్లాడు. పాండు వాళ్ళ అమ్మ అదే గ్రామంలోని తన అన్నయ్య వాళ్ళ ఇంటికి వెళ్లి తిరిగి సాయంత్ర సమయంలో వచ్చేసరికి ఇంటి తాళం పగల గొట్టి ఉండడంతో విషయం గమనించిన తల్లి దుర్గమ్మ పాండుకు విషయం చెప్పడంతో గ్రామానికి వచ్చి చూడగా ఇంటి తాళం పగలగొట్టి బీరువా తాళాలు తెరిచి ఇంటిలోని రూ.7 లక్షల నగదు, 15 తులాల వెండి పట్టీలు చోరీకి గురైనట్లు నిర్ధారించారు. తూప్రాన్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన పోలీసులు ఎస్ఐ గంగరాజు సీసీ ఫుటేజ్ సెల్ ఫోన్ లొకేషన్ ఆధారంగా రామాయంపేట సిఐ సైదా, తూప్రాన్ ఎస్ఐ గంగరాజు, చేగుంట ఎస్ఐ చైతన్య రెడ్డి పోలీస్ సిబ్బందితో ప్రత్యేక బందాలుగా ఏర్పడి దొంగతనం జరిగిన ఇంటి వద్ద పరిసరాలను పరిశీలించి సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం అంబర్పేటకు చెందిన వల్లేపు రాజును సెల్ ఫోన్ ఆధారంగా పట్టుకున్నారు. చేగుంట పీఎస్ పరిధిలోని మాసాయిపేట గ్రామంలోని ఒక ఇంటిలో రాజు ఉన్నట్లుగా లొకేషన్ ఆధారంగా అక్కడికి వెళ్లి చూడగా దొంగిలించిన నగదు, వెండి పట్టీలతో పట్టుబడినట్టు తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ తెలిపారు. అదే విధంగా ఈ కేసును విజయవంతంగా 12 గంటలలోపే చేదించిన పోలీస్ బృందాన్ని డిఎస్పి నరేందర్ గౌడ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు రాజు, మహేష్, నర్సింలు, చంద్రం, ప్రసాద్, సాయిబాబా, వెంకటేష్, సతీష్, నారాయణ రావు, పాషా సమర్థవంతంగా పనిచేసి అరెస్టు చేశారని, వారి కృషిని మెదక్ జిల్లా ఎస్పి డివి శ్రీనివాసరావు అభినందిస్తూ తగిన రివార్డు అందిస్తామని ప్రకటించారు.







# అవినీతిపై రాధిక ఉక్కుపాదం!



## ఇంధన బిల్లులు 'జీరో' చేయడంతో సొంత పార్టీ కౌన్సిలర్లకే చిర్రుబుర్రు

- మెదక్ మున్సిపాలిటీలో అసలేం జరుగుతోంది
- మహిళ కదా అని తక్కువంచనా వేసిన కొందరు
- అవినీతికి అస్సలు ఆస్కారం లేకుండా ప్రత్యేక నిఘా
- పట్టణ సమస్యల పరిష్కారంలో రేయింబవళ్లు శ్రమిస్తున్న వైనం
- మైనంపల్లి హనుమంతరావు, ఎమ్మెల్యే రోహిత్ అండదండలతో ముందుకు
- ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా అవినీతి రహిత పాలన వైపే చైర్మన్ అడుగులు

**అవినీతిపరులకు వణుకు పుట్టిస్తున్న చైర్మన్ రాధికా భూపతిరాజు**

(ప్రత్యేక ప్రతినిధి-సిరి న్యూస్)

మెదక్ మున్సిపాలిటీలో ప్రస్తుతం అసలేం జరుగుతోంది? కొన్నాళ్లుగా అక్కడ సాగుతున్న అంతర్గత పరిణామాలు, పాలనాపరమైన సంస్కరణలు ఇప్పుడు పట్టణ వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారాయి. మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధికా భూపతిరాజు పగ్గాలు చేపట్టిన నాటి నుండి పట్టణాభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తూ, తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. మొదట్లో ఆమెను మహిళ కదా అని చాలా సులువుగా కొట్టిపారేసిన కొందరు నాయకులకు, అధికారులకు ఇప్పుడు ఆమె ఊహించని రీతిలో కొరకరాని కొయ్యలా మారిందని మున్సిపల్ వర్గాల్లో గట్టిగా గుసగుసలు వినిపిస్తున్నాయి. పట్టణ సమస్యలపై పూర్తి పట్టు సాధించిన ఆమె, అవినీతి రహిత పాలనే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు.సమస్య ఎక్కడుంటే అక్కడ.. మెదక్ పట్టణంలో ఎక్కడ ఏ సమస్య వచ్చినా.. అది డ్రైనేజీ కావచ్చు, తాగునీరు కావచ్చు లేదా రోడ్ల సమస్య కావచ్చు.. పగలు, రాత్రి అనే తేడా లేకుండా నిమిషాల వ్యవధిలో స్వయంగా క్షేత్రస్థాయికి చేరుకోవడం చైర్మన్ రాధికా భూపతిరాజు నైజంగా మారింది. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల పర్యటనలు, సంక్షేమ కార్యక్రమాల్లో ఆమె నిరంతరం చురుగ్గా పాల్గొంటున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, నేరుగా వారి ఫిర్యాదులను స్వీకరిస్తూ తక్షణ పరిష్కార దిశగా అధికారులను పరుగులు పెట్టిస్తున్నారు. ఈ చొరవతోనే ఆమె మెదక్ పట్టణ ప్రజల మనస్సుల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు.

### లక్షల ఇంధన బిల్లులు 'జీరో'..

మున్సిపాలిటీలో అవినీతికి, దుర్వినియోగానికి ఆస్కారం లేకుండా చేయడంపై చైర్మన్ రాధిక ప్రత్యేక దృష్టిసారించారు. ఇందులో భాగంగా ఆమె తీసుకున్న ఒక సంచలన నిర్ణయం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. గత పాలనలో మున్సిపల్ నిధులతో నడిచే ప్రైవేట్ వాహనాల ఇంధన (పెట్రోల్, డీజిల్) బిల్లులు ప్రతి నెల లక్షల రూపాయల్లో వచ్చేవి. గత పాలకులు తమ పర్సనల్ వాహనాలకు పెట్రోల్ వాడుకుంటూ అవి కూడా మున్సిపల్ బిల్లుల్లో జమ చేసేవారు. ఈ నిధుల దుర్వినియోగానికి అడ్డుకట్ట వేశారు రాధిక. తన పర్సనల్ వాహనంలో సైతం ఇంధనం వాడకపోవడమే కాకుండా మిగతా కౌన్సిలర్లకు సైతం ఇంధనాన్ని రద్దు చేశారు. ఇలా ఇంధన బిల్లులను పూర్తిగా 'జీరో'కు తీసుకువచ్చిన ఘనత ముమ్మాటికీ ఆమెకే దక్కుతుంది. ప్రభుత్వ సొమ్ము వృథా కాకుండా ఆమె చేసిన ఈ సాహసోపేతమైన సంస్కరణ పట్టణవాసుల ప్రశంసలు అందుకుంటోంది.




### పెట్రో మంటలు.. మింగుడు పడని కౌన్సిలర్లు

అయితే ఉచితంగా వచ్చే ఇంధన వసతికి చైర్మన్ బ్రేకులు వేయడంతో.. సొంత పార్టీకి చెందిన కొందరు కౌన్సిలర్లకు అది అస్సలు మింగుడుపడటం లేదు. తమకు లభించే ఇంధనాన్ని నిలిచిపోవడంతో సదరు కౌన్సిలర్లు చైర్మన్ వైఖరిపై లోలోపల చిర్రుబుర్రలాడుతున్నట్లు సమాచారం. ఆమెపై రకరకాల రాజకీయ ఒత్తిళ్లు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ, చైర్మన్ రాధిక మాత్రం డోంట్ కేర్ అంటూ తన పని తాను చేసుకుపోతున్నారు. ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు, బెదిరింపులకు తలొగ్గకుండా.. మెదక్ పట్టణ ప్రగతి కోసమే, అవినీతి రహిత స్వచ్ఛమైన పాలన అందించడమే ధ్యేయంగా ఆమె ముందుకు సాగుతుండటం విశేషం. సీనియర్ నేత మైనంపల్లి హనుమంతరావు, ఎమ్మెల్యే రోహిత్ అండదండలు రాధికకు పుష్కలంగా ఉండడంతో ప్రజలకు నిస్వార్థంగా సేవ ముందుకు సాగుతుండడం గమనార్హం.

